తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :261 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 04 శనివారం జనవరి 2025 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690



నేను ఎలా జీవిస్తున్నానో

## ప్రజలకు తెలుసు

కావాలంటే అద్దాల మేడలో ఉండేవాడ్నీ : ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 3 తెలుగు వెలుగు:**

మోదీ తన కోసం ఏమీ నిర్మించుకోలేదన్న విషయం ఈ దేశ ప్రజలకు తెలుసు అని, కానీ పేద ప్రజల కోసం మాత్రం నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించినట్లు ప్రధాని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నేను కూడా అద్దాల మేడ కట్టుకునేవాడిని అంటూ ఆమ్ ఆద్మీ పార్టీని ఆయన విమర్శించారు. ఇటీవల నిర్మించిన ఢిల్లీ సీఎం నివాసం కోసం భారీ మొత్తంలో ఖరీదైన వస్తువులను వాడారు. దానిపై ఆరోపణలు వస్తున్నాయి. పబ్లిక్ వర్క్స్ శాఖ రిలీజ్ చేసిన ఇన్వెంటరీలో విస్తుపోయే లెక్కలు ఉన్నాయి. సీఎం బంగ్లా కోసం చాలా హైఎండ్ ఎలక్ట్రానిక్ వస్తువుల్ని వాడినట్లు ఉన్నది. దీంతో బీజేపీ, ఆమ్ ఆద్మీ మధ్య రాజకీయ వేడి చెలరేగింది. గత పదేళ్ల నుంచి ఢిల్లీని ఆపద చుట్టేసిందని,

వివరాలు 2లో

ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు శుక్రవారం

## ప్రమాణ స్వీకారం

**న్యూఢిల్లీ, జనవరి 3 తెలుగు వెలుగు:**

ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత ఒడిశా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చక్రధారి శరణ్ సింగ్ ప్రమాణం చేయించారు. రాజధాని భువనేశ్వర్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మోహన్ చరణ్, మాజీ సీఎం నవీన్ పట్నాయక్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కంభంపాటి హరిబాబు 2021 జులైలో తొలిసారి



వివరాలు 2లో

గ్రేటర్ హైదరాబాద్‌లో

# పక్కాగా మంచినీటి వ్యవస్థ






● రాబోయే 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్లాన్ ● ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ సౌకర్యం ● పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రణాళికలు ● జలమండలి బోర్డు సమావేశంలో సిఎం రేవంత్ దిశానిర్దేశం

**హైదరాబాద్,జనవరి3 తెలుగు వెలుగు:**

రాబోయే 25 ఏండ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, గ్రేటర్ హైదరాబాద్ సిటీలో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరణను దృష్టిలో పెట్టుకొని 2050 సంవత్సరం నాటికి పెరిగే జనాభా అవసరాలకు సరిపడేలా భవిష్యత్ ప్రణాళిక ఉండాలని దిశానిర్దేశించారు. ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్ ను రూపొందించాలని, అవసరమైతే ఏజెన్సీలు, కన్‌స్టలెన్సీలతో అధ్యయనం చేయించాలని అన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం హైదరాబాద్ జలమండలి బోర్డు సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోర్డు సమావేశమవటం ఇదే తొలిసారి. బోర్డు ఛైర్మన్ హోదాలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండబ్ల్యుఎస్ ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రస్తుతంహైదరాబాద్ సిటీలో ఉన్న జనాభాకు సరిపడే తాగునీటిని సరఫరా చేస్తున్నామని,

వివరాలు 2లో

సావిత్రి బాయి పూలేకు సిఎం

## రేవంత్ రెడ్డి నివాళి

**హైదరాబాద్,జనవరి3 తెలుగు వెలుగు:**

సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలేకు సిఎం రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. జయంతి సందర్భంగా జూబ్లిహిల్స్ నివాసంలో ఆ మహానీయురాలి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు.

వివరాలు 2లో



రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్

## బొంద పెట్టింది

రైతులు యాచించాలని

రేవంత్‌రెడ్డి కుట్ర : కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 3 తెలుగు వెలుగు:**

కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని బొంద పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రైతులు యాచించాలని రేవంత్ రెడ్డి అంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వం రైతును రాజు చేయాలని, వ్యవసాయాన్ని స్థిరికరించాలని, ఎవరూ ఆలోచించని విధంగా విప్లవాత్మకమైన పథకానికి రూపకల్పన చేశారు. రైతుల మీద ప్రేమ ఉండే నాయకుడు కాబట్టి.. కేసీఆర్ రైతుకు పెట్టుబడి ఇవ్వాలని ఆలోచన చేశారు. దాన్ని అమలు చేశారు. ఒకసారి కాదు.. వరుసగా 11 సీజన్లకు దరఖాస్తు, దండం పెట్టే అక్కర్లేకుండా..

వివరాలు 2లో



రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ

## పెట్టుబడులే లక్ష్యం :

మల్లు భట్టి విక్రమార్క

**సంగారెడ్డి,జనవరి 3 తెలుగు వెలుగు:**




కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో 2030 నాటికి రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ పనిచేస్తోందని తెలిపారు.

వివరాలు 2లో



## ట్రంప్ రాకకకు ముందే అనేక డిమాండ్లు

ఓపిటిపై అప్పడే మొదలైన ఆందోళనలు

**వాషింగ్టన్,జనవరి3 తెలుగు వెలుగు:**

ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు స్వకరించడానికి ముందే అనేక అంవాలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. ఇందులో వీసాలు మొదలు, ఓపిటి వరకు చర్చకు తెరతీసాయి. ఇదే సమయంలో అంతర్జాతీయ విద్యార్థులు పని అనుభవం సంపాదించేందుకు వాడే ది ఆప్షనల్ ప్రాక్టికల్

వివరాలు 2లో

రాబోయే ఐదేళ్లలో

## కాలుష్య రహిత నగరంగా ఢిల్లీ :

నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, జనవరి 3 తెలుగు వెలుగు:**

రాబోయే ఐదేళ్లలో ఢిల్లీని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుతామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. దేశ రాజధాని రవాణా నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసేందుకు, కాలుష్యాన్ని తగ్గించేందుకు రూ.12,500కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించారు. గత నవంబర్ నుంచి ఢిల్లీలో కాలుష్య స్థాయి ఎక్కువగానే ఉన్నది. కాలుష్యాన్ని తగ్గించేందుకు పలు చర్యలు తీసుకోవడంతో పాటు ఢిల్లీలో బీఎస్-3 పెట్రోల్, బీఎస్-4 డీజిల్ కార్లను రెండుసార్లు నిషేధించారు. ఇటీవల గాలి నాణ్యత సూచీ 350 వరకు చేరింది.



వివరాలు 2లో

సామాన్యులను కోటీశ్వరులను చేయడమే

## కాంగ్రెస్ లక్ష్యం

అధికారికంగా సాయిత్రిబాయి పూలే జయంతి : మంత్రి సీతక్క

**హైదరాబాద్, జనవరి 3 తెలుగు వెలుగు:**

దేశంలో మొదటి సారి సావిత్రీ బాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. సామాన్య మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని చెప్పారు. స్త్రీలకు చదువు అవసరం లేదనే మూఢనమ్మకాల నుంచి ఇప్పుడిప్పుడే బయటపడ్డామని తెలిపారు. మహిళలు ఇంటికే పరిమితం కాదని సావిత్రీ బాయి పూలే నిరూపించారని వెల్లడించారు. చదువు గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి సావిత్రీ బాయి పూలే అన్నారు.



వివరాలు 2లో

గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు

## సుప్రీంకోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ, జనవరి 3 తెలుగు వెలుగు:**

డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు సుప్రీంకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. 2002లో జరిగిన డేరా మాజీ మేనేజర్ రంజిత్ సింగ్ మర్డర్ కేసులో గుర్మీత్‌తో పాటు మరో నలుగురికి అత్యున్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది. ఆ కేసు నుంచి గుర్మీత్ పేరును తొలగించాలని పంజాబ్, హర్యానా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సీబీఐ సవాల్ చేసింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసింది. జస్టిస్ బేలా ఎం త్రివేది నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారిస్తున్నదని చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్



వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## పథకాల అమలు పక్కాగా సాగాలి !

పథకాలు ఏవైనా ఓటు బ్యాంక్‌తో కాకుండా..ప్రజల సర్వతో ముఖాభివృద్ధిని కాంక్షించి కొనసాగించాలి. అవసరం మేరకే పథకాలను ప్రవేశ పెట్టడం జరగాలి. అలా జరిగినప్పుడే వాటికి సార్థకత ఉంటుంది. కొత్తగా రేషన్ కార్డుల మంజూరు, రైతుభరోసాకోసం తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్తగా మళ్లీ రేషన్ కార్డులు ఇస్తామని కూడా అంటున్నారు. ఇప్పటికే జనాభాను మించి పేద కుటుంబాలను గుర్తించి బియ్యం పంపిణీ చేస్తున్నారు. ధరలు పెరిగిన నేటి కాలంలో కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఎపిలో వేలకోట్ల రూపాయల బియ్యం పక్కదారి పట్టాయి. గోడౌన్ల నుంచే మాయం అయ్యాయి. నేతలే సూత్రధారులుగా మారి పక్కదారి పట్టించారు. ఇలాంటి సమయంలో తెలుగు రాష్ట్రాల్లో బియ్యం పథకాన్ని తక్షణం సమీక్షించాలి. వ్యాపారంగా మారిన చౌకబియ్యం ధరలను పెంచాలి. అలాగే పేదలను గుర్తించి వారికి మాత్రమే బియ్యం అందేలా చేయాలి. దీంతో ఖజానకు వేలకోట్లు ఆదా అవుతాయి. దీనిని సంస్కరించకుండా పోరాదు. ఉచిత విద్యుత్ కూడా సక్రమంగా పొలాలకు వెళ్లేది లేనిది లెక్క కట్టాలి. రైతుభరోసా కూడా కేవలం పంటలు వేసే వారికి అందాలి. ఈ పథకాలను పక్కాగా లెక్కలు తీసి అమలు చేయాలి. అప్పుడు వేలకోట్లు ఆదా కావడంతో ఖజనాకు భారం తప్పుతుంది. రైతుభరోసాకు సంబంధించి త్వరలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించదిం, రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. అలాగే, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. ఇదే సందర్భంలో రేషన్ బియ్యం, ఉచిత విద్యుత్ పొందుతున్న రైతుల నుంచి కూడా దరఖాస్తులు తీసుకోవాలి. ఇక్కడే ఎవరు పేదో..ఎవరు కాదో తెలుస్తుంది. గ్రామాల్లో ఎవరెవరు ఉచితంగా పథకాలు అప్పనంగా పొందుతున్నారో క్షేత్రస్థాయి అధికారులకు తెలుసు. పక్కాగా వీటిని అమలు చేయడంలో ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. రైతుభరోసా కోసం అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించాలనుకోవడం మంచిదే. గతంలో లాగా ఎవరికి పడితే వారికి రైతుభరోసా పేరుతో దుబారా చేయకపోవడం మంచిదే. ఇది పంటలు పండించే రైతులకు కూడా ధైర్యం ఇచ్చేది కానుంది.జనవరి 5 నుంచి 7 వరకు రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించే అవకాశముందని, సంక్రాంతి పండుగ తర్వాత సర్కార్ రైతు భరోసాను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతున్న వేళ... ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిందే. కేబినెట్ భేటీలో రైతు భరోసాకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నందున వివరాలు సేకరించడంలో తప్పలేదు. గత ప్రభుత్వం ఒక కోటీ 53 లక్షల ఎకరాలకు రైతుబంధు ఇచ్చింది. గుట్టలు, వెంచర్లు, సాగుచేయని భూములకు కూడా గత ప్రభుత్వం రైతు బంధు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని, ఇప్పుడు అలా కాకుండా కేవలం సాగు చేసే భూములకు రైతు భరో సా నిధులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ధరణి పోర్టల్ రికార్డుల ప్రకారం ఒకకోటి 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా ఇందులో సాగుచేసే భూమి కోటి 30 లక్షలు ఎకరాలుగా ప్రభుత్వం గుర్తించింది. కేవలం ఈ భూ ములకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. తెలంగాణ విస్తీర్ణం 1,12,000 చదరపు కిలోమీటర్లు... అంటే దాదాపు 2 కోట్ల 75 లక్షల ఎకరాల భూమి. దీనిలో కోటీ 60 లక్షల ఎకరాలు వ్యవసాయ భూమి, 66 లక్షల ఎకరాలు అటవీ భూమి, మిగిలినవి గ్రామకంఠాలు, పట్టణాలు, దేవాలయ మాన్యాలు, వక్ఫ్, ఇనాం, శిఖం కింద ఉన్నాయి. ఈ లెక్కలన్నీ కూడా ఉజ్జాయింపు లెక్కలే కానీ, వాస్తవమైన రుజువులు చేయగలిగే స్పష్టమైన లెక్కలు లేవు. దీని కోసం ఎంత కష్టమైనా పొజిషన్ ప్రకారం సమగ్ర భూసర్వే చేసి తీరాలి. భూమికి సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ మేరకు కార్యాచరణ సాగాలి. అన్యాక్రాంతం, కబ్జా అయిన ప్రభుత్వ భూముల రక్షణ తో పాటు దేవాదాయ భూములను కూడా రక్షించాలి. ఇందుకోసం ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేయాలి. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌లో అవతవకలు జరిగాయని గుర్తించినందున సరిదిద్దే పనిలో పారదర్శకంగా, పక్కాగా పనిచేయాలి. నిజానికి తెలంగాణ భూ సమాచారం విషయంలో దాపరికాలు ఏమీ ఉండవు. ఏ ఊరిలోకి వెళ్లినా, ఈ భూమి ఎవరిది అని అడిగినా... పూర్తి సమాచారాన్ని ప్రజలు నోటితో చెప్పేస్తారు. అటువంటి తెలంగాణలో భూ విషయంలో రహస్యం చేయడం వెనక ఉన్న మతలబు ఎవరికీ అర్థం కాలేదు. నేడు భూమాతలో ప్రతి విషయాన్ని నిర్భయంగా, నిర్దిష్టంగా తెలుసుకునే అవకాశం కల్పించారు. రానున్న మూడు నెలల్లో మరిన్ని అంశాలను పొందుపరుస్తూ, నిపుణుల నుండి మరికొన్ని సూచనలు, సలహాలు తీసుకొని తెలంగాణ రైతాంగ సమస్యలను తీర్చేందుకు, సులువైన మార్గాలను పొందుపరిచేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా భూమాత పనిచేస్తే రైతులకు గొప్ప భరోసా కల్పించినట్లే అవుతుంది. ఈ క్రమంలోరైతు భరోసా సాయం మీద కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వం పాస్ పుస్తకం ఉన్న ప్రతి ఒక్కరికి రైతుబంధు ఇచ్చింది. కొండలు, గుట్టలు, ఫామ్‌హౌస్‌లు, కంచెలకు కూడా డబ్బులిచ్చింది. ఈ ప్రభుత్వం కేవలం వ్యవసాయానికి మాత్రమే సాయం అందించాలనే దృఢమైన లక్ష్యంతో ఉన్నది. ప్రతి గ్రామంలోని విలేజ్ అగ్రికల్చరల్ ఆఫీసర్, శాటిలైట్ సహాయంతో పంట పొలాలను గుర్తించి నిజమైన రైతులకు సాయం అందించేందుకు రంగం సిద్ధం చేస్తున్నా తీరు అభినందనీయం. ఈ క్రమంలో విద్యుత్ వాడకం, చౌకబియ్యం సరఫరాలపైనా దృష్టి పెడితే మంచిది.

### నేను ఎలా జీవిస్తున్నానో

## ప్రజలకు తెలుసు

మొదటి పేజీ తరువాయి

అన్నాహజారేను ముందు పెట్టి, కొందరు నిజాయితీలేని వాళ్లు ఢిల్లీని ఆపదలోకి నెట్టేశారని, ఆప్ పార్టీ.. ఢిల్లీపై ఆపదలా పడి, మొత్తం దోచేసుకుంటోందని ప్రధాని విమర్శించారు. రాజకీయ, ఆర్థిక స్థిరత్వానికి ఇండియా సింబల్‌గా మారిందన్నారు. 2025లో భారత పాత్ర మరింత బలపడిందన్నారు. ఈ ఏడాది ప్రపంచ పట్టికలో ఇండియాను మరింత ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. ఇండియాను అతిపెద్ద ఉత్పత్తి దేశంగా మార్చాలన్నారు. ఢిల్లీ అభివృద్ధికి ఇది చాలా ముఖ్యమైన రోజు అని ప్రధాని మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు. జుగ్గి-జోప్రి అర్బన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు చెందిన 1675 ఫ్లాట్లను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. అశోక్ విహార్ ఏరియాలోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో నిర్మించిన ఈబ్ల్యూఎస్ ఫ్లాట్లకు చెందిన లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేశారు.

### సావిత్రి బాయి పూలేకు

## సిఎం రేవంత్ రెడ్డి నివాళి

మొదటి పేజీ తరువాయి

ఆమె అసాధారణ ప్రతిభాశాలి అని, ఆమె ఎందరో మహిళలకు విద్యనందించిన వ్యక్తి అని కొనియాడారు. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్

## బొంద పెట్టింది

మొదటి పేజీ తరువాయి

నేరుగా వారి ఖాతాల్లో నిధులు జమ చేశారు. రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారు కేసీఆర్. 12వ సీజన్ వేసేందుకు పైసలు జమ చేశాం. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీ ఈసీకి ఉత్తరం రాసి ఆపారు అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడాది దాటిపోయినా రైతుబంధు రూపంలో రూపాయి కూడా రైతులకు ఇవ్వలేదు. 12వ సీజన్ కింద రూ. 7500 కోట్లు మేమే వేసేటోళ్లం. మేం దాచిపెట్టిన రూ. 7500 కోట్లను వాళ్లు రైతుల ఖాతాల్లో వేశారు. కొత్తగా ఇవ్వకపోగా.. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ పేరిట బిల్డప్ ఇచ్చారు. రైతులను రాజులను చేస్తాం అని రాహుల్ గాంధీ చేత ఉపన్యాసాలు ఇప్పించారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామన్నారు. ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, బోనస్ రూ. 500, రైతు కూలీలకు రూ. 12 వేలు ఇస్తామన్నారు. ఇది రైతు డిక్లరేషన్ వాగ్దానాలు అని కేటీఆర్ గుర్తు చేశారు.

### రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ

## పెట్టుబడులే లక్ష్యం :

మొదటి పేజీ తరువాయి

కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్స్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండ్రోజుల వర్క్‌షాప్ కార్యక్రమంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సింగరేణి ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. దేశ ప్రగతిలో ఐఐటీలది కీలక పాత్రని, మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఈ ఆధునిక దేవాలయాలైన ఐఐటీలకి అంకురార్పణ చేశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఐఐటీ హైదరాబాద్ విద్యాసంస్థ కాదని, ఆవిష్కరణలకు కేంద్ర బిందువని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఫ్లోటింగ్ సోలార్‌పై పెట్టుబడులు పెడుతామని, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణను మారుస్తామని ఆయన చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సంగారెడ్డికి ఐఐటీ వచ్చిందని భట్టి గుర్తు చేశారు. వైఎస్ రాజకీయ నేతే కాదు.. విజన్ ఉన్న గొప్ప నాయకుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు.

### సామాన్యులను కోటీశ్వరులను చేయడమే

## కాంగ్రెస్ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

ఆదివాసీ బిడ్డ రాష్ట్రపతిగా ఉన్నారని తెలిపారు. భార్యాభర్తలు రోజంతా పనిచేసినా.. సాయంత్రం భార్య మాత్రమే ఇంట్లో పని ఎందుకు చేయాలని ప్రశ్నించారు. భార్యాభర్తలు ఇద్దరూ చేయాల్సిందేనని స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు లోన్‌బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. 17 రకాల వ్యాపారాలతో మహిళలకు ఉపాధి కల్పిస్తున్నామని వెల్లడించారు. నాణ్యత, మంచి రుచితో ఆరోగ్యకరమైన చేపల వంటకాలు తయారుచేయాలని సూచించారు. ఫిష్‌ఫుడ్‌కు మంచి బ్రాండ్ క్రియేట్ కావాలని, 100 శాతం సక్సెస్ రేట్ ఉండాలన్నారు. అమ్మ చేతి వంటకు మారుపేరుగా ఇందిరా మహిళా క్యాంటీన్లు ఉండాలని తెలిపారు. సంచార చేపల విక్రయ వాహనాల్లో వ్యాపారాలు విజయవంతం కావాలన్నారు. మండల కేంద్రం వరకు ఈ వ్యాపారం వెళ్లాలని ఆకాంక్షించారు. అంతకుముందు సావిత్రీబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా నిర్వహిస్తున్నందుకుగాను సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి సీతక్క ట్వీట్ చేశారు. ఇది మహిళలందరికి గర్వకారణమని చెప్పారు. సావిత్రీబాయిని స్ఫూర్తిగా తీసుకుని మహిళలందరినీ సాధికారత దిశగా నడిపించేందుకు ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

### గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు

## సుప్రీంకోర్టు నోటీసులు

మొదటి పేజీ తరువాయి

ధర్మాసనం తెలిపింది. బేలా త్రివేది బెంచ్ ముందుకు ఈ కేసును పంపనున్నట్లు చెప్పారు. హర్యానాలోని కురక్షేత్రలో ఉన్న ఖాన్పుర్ కాలనీలో 2002, జూలై 10వ తేదీన రంజిత్ సింగ్ హత్యకు గురయ్యాడు. అనేక మంది మహిళలపై గుర్మీత్ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు రాసి ఉన్న ఓ లేఖను రంజిత్ సింగ్ సర్క్యులేట్ చేసినట్లు అనుమానాలు ఉన్నాయి. ఆ మర్డర్ కేసులో పంచకుల సీబీఐ కోర్టు 2021లో రామ్ రహీమ్‌తో పాటు మరో నలుగుర్ని దోషులుగా ప్రకటించింది. అయిదుగురికి జీవితఖైదు శిక్ష వేసింది. గుర్మీత్‌కు 31 లక్షల జరిమానా కూడా విధించారు.

## రాబోయే ఐదేళ్లలో కాలుష్య రహిత నగరంగా ఢిల్లీ :

మొదటి పేజీ తరువాయి

కమీషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్ 3 కింద ఆంక్షలు మళ్లీ తీసుసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా కార్లపై మరోసారి నిషేధం విధించే అవకాశం ఉంది. అయితే, ఢిల్లీలోని వాతావరణ కాలుష్యానికి కారణాల్లో వాహనాలు ఉద్గారాలు సైతం ఒకటి. ఢిల్లీ రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు, కాలుష్యాన్ని తగ్గించేందుకు రూ.12,500కోట్ల పెట్టుబడిని కేంద్రమంత్రి తెలిపారు. అదనంగా రూ.12500 కోట్ల సీఆర్‌ఐఎఫ్ ఫండ్‌ని సైతం ప్రకటించారు. ఢిల్లీలో కాలుష్యాన్ని తగ్గించడానికి రహదారుల మంత్రిత్వ శాఖ ఏయే ప్రాజెక్టులను ప్రారంభించబోతుందో ఆయన వివరించారు. వాయు కాలుష్యం, ట్రాఫిక్ జామ్‌లతో ఢిల్లీ ఇబ్బందులపడుతుందని.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఢిల్లీని ఆయా సమస్యల నుంచి గట్టెక్కించేందుకు ప్రాజెక్టులను ప్రారంభించిందన్నారు. ఢిల్లీలోకి ప్రవేశించే వాహనాల ఒత్తిడిని తగ్గించేందుకు కొత్త రోడ్డు ప్రాజెక్టులు ఎంతో దోహదపడుతాయన్నారు. కాలుష్యాన్ని క్లీన్ ఎనర్జీ ద్వారా తగ్గించనున్నట్లు పేర్కొన్నారు. ఢిల్లీ కాలుష్యంలో 40శాతం శిలాజ ఇంధనాల వినియోగమే కారణమని.. దాంతో ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సులు, కార్లు, స్కూటర్లు, సీఎన్‌జీ వాహనాలను తీసుకువచ్చామన్నారు. రాబోయే ఐదేళ్లలో ఢిల్లీని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. కొత్త రోడ్ నెట్‌వర్క్‌తో వాహనాల రద్దీ తగ్గుతుందన్నారు. ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ చుట్టూ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఇప్పటికే ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేను నిర్మించిందని.. అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ ప్రాజెక్ట్ కింద.. ఢిల్లీ-కత్రా ఎక్స్‌ప్రెస్ వేతో కుండ్లి మనేసర్ పాల్వాల్ ఎక్స్‌ప్రెస్ వే.. లేదంటే వెస్ట్రన్ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్ వే ద్వారా కనెక్టివిటీని అందించే ఫేజ్-2ని మంత్రిత్వ శాఖ ఖరారు చేస్తోంది. ఆయా రోడ్‌నెట్ వర్క్‌ల ద్వారా జమ్మూ కశ్మీర్, పంజాబ్ నుంచి వచ్చే వాహనాలు నేరుగా విమానాశ్రయం, ఢిల్లీ-ముంబయి ఎక్స్‌ప్రెస్‌వేకు చేరుకునేలా ఉపయోగకరంగా ఉంటాయన్నారు. కొత్త రోడ్ నెట్‌వర్క్ ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వేకి నేరుగా కనెక్టివిటీని అందిస్తుందని.. దాంతో రాజధానిలో రద్దీని తగ్గించడంలో సహాపడుతుంది. మహిపాల్‌పూర్, రంగ్‌పురి ప్రాంతాల్లో రోజువారీ ట్రాఫిక్ జామ్‌ను నివారించేందుకు ఐదు కిలోమీటర్ల పొడవైన సొరంగాన్ని నిర్మించే యోచనలో ఉన్నట్లు గడ్కరీ వివరించారు. రూ.3,500 కోట్లతో ఈ సొరంగాన్ని నిర్మించనున్నారు. ఈ సొరంగం వసంత్ కుంజ్‌లోని శివమూర్తి, నెల్సన్ మండేలా మార్గలను కలుపుతుంది.

### ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు శుక్రవారం

## ప్రమాణ స్వీకారం

మొదటి పేజీ తరువాయి

మిజోరం గవర్నర్‌గా నియమితులైన విషయం తెలిసిందే. ఒడిశా గవర్నర్ రఘుబర్‌దాస్ రాజీనామాతో.. ఆయన స్థానంలో కంభంపాటి హరిబాబును నియమిస్తూ గతేడాది డిసెంబర్‌లో కేంద్రం ప్రకటించింది. అదేవిధంగా కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా శుక్రవారం మణిపూర్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. దేశంలోని ఐదు రాష్ట్రాలకు కేంద్రం గవర్నర్లను నియమించిన విషయం తెలిసిందే. బీహార్ గవర్నర్‌గా ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, కేరళ గవర్నర్‌గా రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు, మిజోరం గవర్నర్‌గా జనరల్ విజయ్ కుమార్ సింగ్, మణిపూర్ గవర్నర్‌గా కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లాను నియమించింది. ఈ మేరకు గత నెల 24న రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే.

### గ్రేటర్ హైదరాబాద్‌లో పక్కగా

## మంచినీటి వ్యవస్థ

మొదటి పేజీ తరువాయి

మొత్తం 9800 కిలోమీటర్ల డ్రింకింగ్ వాటర్ డిస్టిబ్యూషన్ నెట్వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లకు నీటిని సరఫరా చేస్తున్నట్లు సీఎంకు అధికారులు నివేదించారు. మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నుంచి సిటీకి ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతోందని, గోదావరి ఫేజ్ 2 ద్వారా మరింత నీటిని తెచ్చుకొని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ వరకు తాగునీటి సరఫరాకు డిజైన్ చేసిన ప్రాజెక్టుపై సమావేశంలో చర్చ జరిగింది. ల్గ÷దరాబాద్ తాగునీటి అవసరాలకు నిర్దేశిరచిన గోదావరి ఫేజ్ 2 ప్రాజెక్టుకు మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకోవాలా, కొండపోచమ్మ సాగర్ ను నీటి వనరుగా ఎంచుకోవాలా.. అనే అంశంపై సమావేశంలో చర్చించారు. కన్సల్టెన్సీ ఏజెన్సీలు ఇచ్చిన రిపోర్టుతో పాటు నీటి లభ్యత ఎక్కువగా ఉండటం, లిఫ్టింగ్ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని మల్లన్నసాగర్ నుంచే తాగునీటి సరఫరా ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీలకు బదులు, సిటీ అవసరాల దృష్ట్యా 20 టీఎంసీల నీటిని తెచ్చుకునేలా మార్పులకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జలమండలి ఆదాయ వ్యయాల నివేదికను ఎండీ అశోక్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. జలమండలికి వచ్చే ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలకు, తాగునీటి సరఫరా నిర్వహణ ఖర్చులకు సరిపోతుందని వివరించారు. వివిధ ప్రభుత్వ విభాగాలు, కార్యాలయాల నుంచి దాదాపు రూ. 4,300 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నాయని, కరెంటు బిల్లులకు జలమండలి దాదాపు రూ.5,500 కోట్లు బాకీ పడిందని, రూ.1,847 కోట్లు గతంలో తీసుకున్న అప్పులున్నాయని, దాదాపు రూ. 8,800 కోట్ల రెవిన్యూ లోటు ఉందని వివరించారు. ఆదాయ వ్యయాలు ఆశాజనకంగా లేవని, వీటిని అధిగమించేందుకు ఆర్థిక శాఖ సమన్వయంతో తక్షణ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జలమండలి తమ సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని, అందుకు అనుసరించాల్సిన విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఇప్పటికే 20 వేల లీటర్ల నీటిని సిటీలో ఉచితంగా సరఫరా చేస్తున్నందున, ఇతర కనెక్షన్ల నుంచి రావాల్సిన నల్లా బిల్లు బకాయిలు క్రమం తప్పకుండా వసూలయ్యేలా చూడాలని అన్నారు. జలమండలి కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమయ్యే నిధులను సమకూర్చుకోవాలని, తక్కువ వడ్డీతో రుణాలు తెచ్చుకునే ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు వీలుగా ప్రాజెక్టు డీపీఆర్ లు తయారు చేయించాలని చెప్పారు. మంజీరా నుంచి 1965 నుంచి సిటీలో పలు ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న పైపు లైన్లకు కాలం చెల్లిందని, దీంతో రిపేర్లు వస్తే దాదాపు పది నుంచి 15 రోజులు నీటి సరఫరా నిలిచిపోతోందని అధికారులు సీఎంకు వివరించారు. ఈ పాత లైను వెంబడి ప్రత్యామ్నాయంగా మరో అధునాతన లైన్ నిర్మించేలా కొత్త ప్రాజెక్టు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా నిధులు తెచ్చుకునేందుకు వీలుగా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### ట్రంప్ రాకకకు ముందే అనేక

## డిమాండ్లు

మొదటి పేజీ తరువాయి

ట్రైనింగ్ (ఓపీటీ) ప్రోగ్రామ్‌కు ముగింపు పలకాలన్న ఒత్తిడి పెరుగుతోంది. అమెరికన్లకు లభించాల్సిన జాబ్స్‌ను ఈ ప్రోగ్రాం కింద వచ్చిన విదేశీ విద్యార్థులు ఎగరేసుకుపోతున్నారనే ఆందోళనలు తీవ్రమయ్యాయి. సంప్రదాయ మార్గాలను బైపాస్ చేసి.. దీర్ఘకాలిక వలసలకు కూడా దీనిని విద్యార్థులు వాడుకొంటున్నారనే విమర్శలొస్తున్నాయి. వాస్తవానికి ఓపీటీ కార్యక్రమాన్ని తాత్కాలికంగా స్కిల్ డెవలప్‌మెంట్ కోసం వినియోగిస్తారు. దీనికింద ఎఫ్-1 వీసా ఉన్న విద్యార్థులు స్టెమ్ డిగ్రీ పూర్తి చేస్తే అమెరికాలో మూడేళ్లపాటు పనిచేసే అవకాశం లభిస్తుంది. ఈ కార్యక్రమానికి ఆ దేశ కాంగ్రెస్ అనుమతి లేదని విమర్శకులు తరచూ ప్రస్తావిస్తుంటారు. అంతేకాదు.. ఈ విద్యార్థులు అమెరికన్ స్టూడెంట్లతో కలిసి ఉద్యోగాల కోసం పోటీపడుతున్నారని ఆరోపిస్తున్నారు. అమెరికా జాబ్ మార్కెట్‌కు దీన్ని దొడ్డిదారిగా అభివర్ణిస్తుంటారు. అమెరికా టెక్ వర్కర్స్ గ్రూప్ ఈ ప్రోగ్రామ్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. 'ఓపీటీకి అతిథి ఉద్యోగుల స్కీమ్. దీనికి విదేశీ విద్యార్థుల ఇంటర్న్‌షిప్ అనే ముసుగు వేశారు. విశ్వవిద్యాలయాలు చదువుకు బదులు వర్క్‌పర్మిట్లను విక్రయిస్తున్నాయి. ట్రంప్ అమెరికాను రక్షించేందుకు, ఇక్కడి విద్యార్థులకు ఎదురయ్యే అన్యాయమైన పోటీని తొలగించేందుకు.. ఈ ఓపీటీ ప్రోగ్రామ్‌ను ముగించాలని కోరింది. ఇప్పటికే వాషింగ్టన్ అలయన్స్ ఆఫ్ టెక్నాలజీ వర్కర్స్ ఓపీటీపై 2023లో కోర్టును ఆశ్రయించింది. ఇది అమెరికా ఉద్యోగులకు హాని చేస్తోందని ఆరోపించింది. కానీ, కింది కోర్టు మాత్రం ఈ ప్రోగ్రామ్‌ను సమర్థించింది. మరోవైపు కొందరు చట్టసభ సభ్యులు అసలు ఈ కార్యక్రమాన్నే రద్దు చేయించేందుకు సన్నద్ధమవుతున్నారు. భారత విద్యార్థులు వృత్తిపరమైన అవకాశాలు.. హెచ్1బీ వీసాల కోసం ఈ ఓపీటీ ప్రోగ్రామ్‌పైనే ఆధారపడతారు. ఇప్పుడు ట్రంప్ వచ్చాక దీనిపై సమీక్షిస్తే నష్టపోయేది భారతీయ విద్యార్థులే.

## పసిడి ప్రియులకు అలర్ట్.. కొత్త సంవత్సరంలో షాక్..

### తులం గోల్డ్ రేటు ఎంతంటే?

తెలుగు వెలుగు ప్రతినిధి

బంగారం కొనాలనుకునే వారికి కొత్త సంవత్సరంలో షాక్ తగులుతోంది. వరుసగా గోల్డ్ రేట్లు పెరుగుతూనే ఉన్నాయి. దేశీయంగా,కొత్త సంవత్సరంలో తొలిరోజు తగ్గిన బంగారం ధరలు.. మళ్లీ పుంజుకుంటున్నాయి. వరుసగా రెండో రోజు కూడా గోల్డ్ రేట్లు ఎగబాకాయి. దీంతో ఇప్పుడు కొనుగోలు చేయాలనుకునే వారికి షాక్ తగులుతోంది. భారతీయులకు బంగారం అంటే అమితాసక్తి ఉంటుంది. పండగలు, శుభకార్యాలు, ఇతర వేడుకల సమయాల్లో ఇలా గోల్డ్ జువెల్లరీ కొనుగోలు చేసేందుకు ఎక్కువ ఆసక్తి చూపిస్తుంటారు. దీంతో డిమాండ్ కూడా బాగానే ఉంటుంది. ఇక.. గోల్డ్ రేట్లు గతేడాది అక్టోబర్- నవంబర్ సమయంలో రికార్డు స్థాయి గరిష్టాల్ని చేరిన సంగతి తెలిసిందే. తర్వాత.. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తిరిగి గెలిచాక.. డాలర్, బాండ్ ఈల్డ్స్ పుంజుకోవడంతో గోల్డ్ రేట్లు క్రమంగా దిగొచ్చాయి. తర్వాత మళ్లీ స్వల్ప హెచ్చుతగ్గులకు లోనయ్యాయి.ఈ క్రమంలోనే ఇప్పుడు న్యూ ఇయర్‌లో మళ్లీ పుత్తడి ధరలు పెరుగుతున్నాయి. దేశీయంగా ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో చూసినట్లయితే 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 300 పెరగడంతో 10 గ్రాములకు రూ. 71,800 కు చేరింది. ముందటి రోజు కూడా ఇది రూ. 400 పెరిగింది. అంటే 2 రోజుల వ్యవధిలోనే రూ. 700 పెరిగిందన్నమాట. ఇదే సమయంలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన గోల్డ్ ధర రూ. 330 పెరగడంతో తులం రూ. 78,330 వద్ద ఉంది. కిందటి రోజు ఇది రూ. 440 పెరిగింది.హైదరాబాద్‌తో పాటే దేశ రాజధాని ఢిల్లీలో కూడా పసిడి ధరలు పెరిగాయి. ఇక్కడ 22 క్యారెట్ల పుత్తడి ధర రూ. 300 పెరగడంతో తులం రూ. 71,950 వద్ద ఉంది. 24 క్యారెట్స్ గోల్డ్ రేటు రూ. 330 పెరిగి 10 గ్రాములు రూ. 78,480 కి చేరింది. ఇక బంగారం ధరలు పెరిగినప్పటికీ వెండి రేట్లు మాత్రం కొద్ది రోజులుగా పెరగట్లేదు. స్థిరంగానే ఉంటున్నాయి. ఢిల్లీలో ప్రస్తుతం కేజీకి రూ. 90,500 పలుకుతుండగా.. హైదరాబాద్ నగరంలో చూస్తే ఇది సరిగ్గా రూ. 98 వేల వద్ద ఉంది. గోల్డ్, సిల్వర్ ధరలు అన్ని ప్రాంతాల్లో ఒకేలా ఉండవు. స్థానిక పన్ను రేట్లు, ఇతర అంశాల నేపథ్యంలో.. ధరల్లో వ్యత్యాసం గమనించొచ్చు.ఇంటర్నేషనల్ మార్కెట్లోనూ గోల్డ్ రేట్లు పెరిగాయి. కిందటి రోజుతో పోలిస్తే దాదాపు 30 డాలర్లకుపైగా పెరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 2660 డాలర్ల స్థాయికి ఎగబాకింది. సిల్వర్ రేట్లు పెద్దగా పెరిగినట్లు కనిపించట్లేదు. స్పాట్ సిల్వర్ రేటు 29.60 డాలర్ల వద్ద ఉంది. ఇక ఇదే సమయంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 85.83 వద్ద ట్రేడవుతోంది.

# జిల్లాలోని వసతి గృహాల నిర్వహణపై సమీక్ష

## తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**



శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, పరిశ్రమల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు , జిల్లాలోని వసతి గృహాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ సిఎస్ఆర్ నిధులను విద్య, వైద్య రంగాల అభివృద్ధి కోసం ప్రధానంగా వినియోగించాలని ఆదేశించారు. జిల్లాలో ఐదు క్లస్టర్ల పరిధిలో ప్రారంభించిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పరిశ్రమల యాజమాన్యాలు తమ బాధ్యతగా అభివృద్ధి పనులకు సహకరించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలలు, బాలబాలికల గురుకుల పాఠశాలలు, కాలేజీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.వసతి గృహాల పరిస్థితి, మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల సంఖ్య, హాస్టల్ భవనాల పరిస్థితి వంటి అంశాలను ప్రాధాన్యతగా చర్చించారు.వసతి గృహాల్లో తాగునీరు, ప్రభుత్వ వసతిగృహాల నిర్వహణ , ప్రయివేటు భవనాలలో నడుస్తున్న వసతి గృహాల నిర్వహణపై నివేదికలు సమర్పించాలాలని అధికారులను ఆదేశించారు . జిల్లాలోని వసతి గృహాల పనితీరు మెరుగుపరచుట హాస్టల్ బిల్డింగులు వివరాలు , మౌలిక సదుపాయాల కల్పన అద్దె భవనాలు ,సొంత భవనాలు వివరాలు వాటి రిపేర్లు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు . విద్యార్థుల సంఖ్య వివరాలు వసతి గృహాల నిర్వహణపై పాత కొత్త విద్యుత్, శానిటేషన్ వంటి మౌలిక అవసరాలను మెరుగుపరచాలని సూచించారు. సంక్షేమశాఖాధికారులు వసతి గృహాల నిర్వహణ నివేదికలను జిల్లా కలెక్టర్‌కు అందజేయాలని స్పష్టం చేశారు. వసతి గృహాల మెరుగుదల జిల్లాలో విద్యార్థుల అభ్యున్నతికి కీలకమని, ఈ పనులు



సమయానుసారం పూర్తిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పరిశ్రమల శాఖ అధికారులు, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, పరిశ్రమల యాజమాన్యాలు ప్రతినిధులు, పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కి అభినందనల వెల్లువా...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఆంగ్ల నూతన సంవత్సరం శుభ సందర్భంగా మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు కేటీఆర్ నీ బాలనగర్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆవుల రవీందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ కు చెందిన విఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన

## సత్యం శ్రీరంగం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని గాంధీ భవన్ లో మర్యాదపూర్వకంగా టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచే సారు.



# తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

## ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 03**

హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు ఈ కార్యక్రమంలో వారితోపాటు మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి గారు మరియు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివరాథోడ్ మరియు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సావిత్రీబాయి ఫూలే కి నివాళులు అర్పించిన

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కౌన్సిలర్స్

**వనపర్తి ప్రతినిధి జనవరి 3 తెలుగు వెలుగు న్యూస్**

మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి ఫూలే జయంతి సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులతో కలసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజములో ఆన్న మూఢనమ్మకాలు, రుగ్మతలు,నిరక్షరాస్యతపట్ల అవగాహన కలిగి పట్టుదలతో చదివి భర్త జ్యోతిరావు ఫూలే సహకారముతో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా బాధ్యతలు నిర్వహించిన మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయురాలు సావిత్రీబాయి ఫూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గట్టుయాదవ్ వాకిటి శ్రీధర్ రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్ కురుమూర్తి యాదవ్ జత్రు నాయక్ ప్రేమ్ నాథ్ రెడ్డి కౌన్సిలర్ కంచ రవి సూర్యవంశం గిరి చిట్యాల రాము జోహెబ్ హుసేన్ మాజీ సర్పంచులు గౌడ నాయక్ జయ రాములు నారాయణ నాయక్ నాయకురాలు సాయి లీల కవిత లక్ష్మణ్ బాబు శివ అఖిల్ తోట శీను తదితరులు పాల్గొన్నారు.





# మంత్రి దామోదర్ రాజనర్సింహా గారికి శుభాకాంక్షలు తెలిపిన

## డీసీసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 03**

తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా గారిని సంగారెడ్డి లోని మంత్రి వారి స్వగృహంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది



# టిపిసిసి అధ్యక్షున్ని కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

## మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి...

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను టిపిసీసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగంతో కలిసి కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ దళిత నేత గజనంద్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# సిఆర్టిల సమ్మె విరమణ మంత్రి సీతక్క సానుకూల స్పందన

**తెలుగు వెలుగు....హైదరాబాద్, జనవరి 3:**

గత 20 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ సమ్మెలో ఉన్న సిఆర్టిలు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సానుకూల స్పందనతో సమ్మె విరమించినట్లు ప్రకటించారు.శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో, సీతక్క మాట్లాడుతూ, "సిఆర్టిల సమస్యలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకెళ్తూ త్వరలోనే తగిన పరిష్కారం చేపడతాం," అని హామీ ఇచ్చారు.సిఆర్టిల సమ్మె విరమించడాన్ని ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు హర్షించారు. గిరిజన విద్యార్థుల కోసం పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, మరియు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**సమావేశంలో పాల్గొన్న నాయకులు:**

ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాదవ్ వినయ్ రావు, రాష్ట్ర అధ్యక్షులు సోమేశ్, గౌరవ అధ్యక్షులు అజ్మీర శివ నాయక్, సక్రాం లక్ష్మణ్ నాయక్, రాజేష్, మంగీలాల్, పసుపులేటి శ్రీను, రవి కుమార్, రూప్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**సిఆర్టిల విజయంపై జేఏసీ నాయకుల అభిప్రాయం:**

ఈ విజయానికి మద్దతు తెలుపుతూ, సిఆర్టిల డిమాండ్ల సాధనలో తమ భాగస్వామ్యం తెలియజేసిన ఉపాధ్యాయ సంఘాలు, ప్రభుత్వం న్యాయసమరాన్ని అంగీకరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశాయి.



# సంగారెడ్డి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా సమాఖ్య షాపింగ్ మాల్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం , మున్సిపాలిటీ అమృత్ 2.0 కార్యక్రమం ప్రారంభం, జిల్లా మహిళా సమఖ్య పెట్రోల్ పంప్ ఫౌండేషన్, ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మోడల్ ఇందిరమ్మ ఇండ్లకు శకుస్థాపనలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు మంత్రి దామోదర రాజనర్సింహ గారు, ఎంపి రఘునందన్ రావు గార్లతో కలసి పాల్గొన్నారు... చింత ప్రభాకర్ గారి కామెంట్స్ .... మహిళలకు నూతన సంవత్సర.. రాబోయే సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు...మహిళ సమక్య వారి కల సహకారమైన రోజు ఈరోజు...గత ప్రభుత్వంలో మాజీ మంత్రి హరీష్ రావు గారు మీ కోరిక మేరకు రూ. 75 లక్షల రూపాయలు మీకు ఇవ్వడం జరిగింది... 29 లక్షల రూపాయలు మీరు జమ చేసి ఆ షాపింగ్ కాంప్లెక్స్ ను పూర్తి చేసుకోవడం జరిగింది...రాష్ట్రంలో మొదటి మహిళ ల సమాఖ్య పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసుకోవడం సంతోషం





## వైకుంఠ (ముక్కోటి ఏకాదశి) శుభ ఆహ్వాన కరపత్రికను పులిమామిడి రాజుకు అందచేయుట

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )

సదాశివపేట పట్టణంలోని తన నివాసంలో ముక్కోటి ఏకాదశి శుభ ఆహ్వాన కరపత్రికను శ్రీ వెంకటాచల దివ్య క్షేత్రం, వెంకటాపూర్ గ్రామం, సంగారెడ్డి జిల్లా ఆలయ కమిటీ వారు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజుకు అందించి వేడుకలకు ఆహ్వానించడం జరిగింది. ఇట్టి వేడుకలు తేది: 10- 01-2025 శుక్రవారం రోజున నిర్వహించబడును. ఉదయం 4 గంటలకు స్వామి వారికి సుప్రభాతసేవ, 5 గంటలకు గరుడ సేవ, వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం, ప్రతేక అర్చనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటములు భజనలు, పల్లకి సేవలు నిర్వహించబడును. తేదీ 12-01 -2025 ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు గోదా రంగనాథ కళ్యాణోత్సవం నిర్వహించబడును. ఇట్టి కార్యక్రమంలో పాల్గొనే భక్తులు 1,116 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోగలరని ఆలయ కమిటీ వారు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆ భగవంతుని కృపకుపాత్రులు కావాల్సిందిగా పులిమామిడి రాజు పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు చిల్వేరి వెంకటేశం, గౌరవ అధ్యక్షులు సుధాకర్ గుప్తా, జగదీశ్వర్ పంతులు, సహాయ కార్యదర్శి బల్ రామ్ శ్రీనివాస్, కోశాధికారి షో లాపురం రాజు, సోమ శంకర్, తాలెల్మ రాము మొదలగు వారు పాల్గొన్నారు.



## చిట్కుల్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించిన

మహిళల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన సామాజిక విప్లవ కారిణి

ఆడబిడ్డలకు అక్షరాన్ని పరిచయం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే...

ఆమె జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన ప్రజాప్రభుత్వం..

నీలం మధు ముదిరాజ్..

తెలుగు వెలుగు ప్రతినిధి

మహిళల సమానత్వం కోసం వారి అభ్యున్నతి కోసం ఉద్యమం చేసిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా సావిత్రిబాయి పూలే మహిళలకు విద్యను సులభతరం చేసేందుకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు.ఆమె "గో గేట్ ఎడ్యుకేషన్" కవిత ద్వారా అణగారిన వర్గాలకు విద్యాభ్యాసం గొప్పతనాన్ని వివరిస్తూ ప్రోత్సహించిందన్నారు.మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ప్రస్థానం ప్రారంభించిన ఆ మహనీయురాలు తర్వాత కాలంలో 17 పాఠశాలలను ప్రారంభించి మహిళా విద్యను ప్రోత్సహించిందని తెలియజేశారు.ఆమె సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆమె జయంతి అయిన జనవరి 3వ తేదీని ప్రతి ఏట మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలిపారు.




## వరంగల్ డీసీసీబీ బ్యాంక్ పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న

### టీజీ క్యాబ్ చైర్మన్ రవీందర్ రావు

వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు

వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన డిసిసిబి బ్యాంక్ పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావుఈ సందర్భంగా వారు ఆర్థికలావాదేవీలపై,టర్నోవర్స్,బ్యాంక్ పురోగతి పై, ఐటి రంగం, నెట్ వర్క్ పై, డిపాజిట్స్ ఎడ్యుకేషనల్ అవర్నెస్, ఆర్బీఐ మరియు నాబార్డ్ సర్కులర్ల అమలుపై,రైతు రుణ మాఫీపై వారు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వరంగల్ డిసిసిబి డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని చైర్మన్ మరియు డైరెక్టర్లు సన్మానించి అభినందనలు తెలిపారు.అనంతరం పాలకవర్గ సభ్యులతో కలిసి చైర్మన్ డిసిసిబి బ్యాంక్ నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ నీ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్, వైస్ చైర్మన్ వేంకటేశ్వర రెడ్డి,డైరెక్టర్లు రమేష్,రంజిత్,హరి ప్రసాద్,రమేష్,ఉపేందర్ రెడ్డి,రాజశ్వర్ రెడ్డి,మురళీధర్ రావు, గోపాల్ రావు,యాదగిరి రెడ్డి, నర్సింగ రావు,శ్రీనివాస్ రెడ్డి,రవిరాజు,టీజీ క్యాబ్ డిజిఎం శ్రీనివాస రావు,డిసిసిబి డిజిఎం అశోక్, ఏజిఎం రాజు,మేనేజర్ నిహారిక పాల్గొన్నారు..





# పంచాయతీతో పాటే మున్సిపల్ ఎన్నికలు..!!

ఈ నెల 26న ముగియనున్న మున్సిపాలిటీల టర్మ్

కొత్తగా 12 మున్సిపాలిటీలు, 2 కార్పొరేషన్ల ఏర్పాటు

డివిజన్లు, ఓటర్ల లిస్టుపై అధికారుల కసరత్తు

శివారు పంచాయతీలు మున్సిపాలిటీల్లో విలీనం

తెలుగు వెలుగు ప్రతినిధి

హైదరాబాద్ : రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలతో పాటు.. లేదంటే కొద్దిరోజుల గ్యాప్తో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నెల 26తో మున్సిపాలిటీల టర్మ్ ముగియనుంది. సంక్రాంతి పండుగ తర్వాత పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ చేసి ఈ నెల చివరివారం నుంచి ఫిబ్రవరి మొదటివారంలోగా మూడుదశల్లో ఎలక్షన్స్ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నది. కులగణన వివరాలు ఇప్పటికే బీసీ డెడికేషన్ కమిషన్కు చేరడంతో త్వరలోనే సర్కారుకు రిపోర్టు ఇవ్వనుంది. దాని ప్రకారం బీసీ రిజర్వేషన్లపై సర్కారు ప్రకటన చేయగానే పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మొదలుకానుంది. పంచాయతీల పదవీకాలం గతేడాది ఫిబ్రవరిలోనే ముగిసినప్పటికీ బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం పెండింగ్లో ఉండడం వల్లే ఎన్నికలు ఆలస్యమవుతూ వచ్చాయి. మున్సిపల్ ఎన్నిలకు ఆ సమస్య లేకపోవడంతో పంచాయతీ ఎన్నికలతోపాటే నిర్వహించాలని సర్కారు భావిస్తున్నట్లు ఓ ఉన్నతాధికారి తెలిపారు.

**నేడో.. రేపో.. గెజిట్**

రాష్ట్రంలో ఇప్పటికే 141 మున్సిపాలిటీలు, 13 కార్పొరేషన్లు ఉన్నాయి. ఇటీవల కొత్తగా 12 మున్సిపాలిటీలను, మహబూబ్ నగర్, మంచిర్యాల కార్పొరేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వీటిపై నేడో, రేపో గెజిట్ విడుదల కానుంది.

ఇందులో 129 మున్సిపాలిటీల టర్మ్ ఈ నెల 26తో ముగియనుంది. మరో 7 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల టర్మ్ ఈ ఏడాది మే వరకు ఉంది. జీహెచ్ఎంసీ టర్మ్ వచ్చే ఫిబ్రవరి వరకు ఉన్నప్పటికీ ఈ ఏడాది డిసెంబర్ లేదా వచ్చే ఏడాది జనవరిలో ఎన్నికలు నిర్వహించే చాన్స్ ఉంది. గతంలో 138 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగ్గా 5 మున్సిపాలిటీల (పాల్వంచ, జహీరాబాద్, మణుగూరు, ఆసిఫాబాద్, మందమర్రి)కు ఎన్నికలు జరగలేదు.

**మార్పులు చేర్పులు షురూ**

ప్రభుత్వం ఇటీవల 12




మున్సిపాలిటీలు, 2 కార్పొరేషన్లు ఏర్పాటుతో పాటు కరీంనగర్ కార్పొరేషన్ పరిధి పెంచింది. ఈ మేరకు అసెంబ్లీలో ప్రకటన చేసింది. 12 మున్సిపాలిటీల్లో కోహీర్, గుమ్మడిదల, గడ్డ పోతారం, ఇస్నాపూర్ (సంగారెడ్డి జిల్లా).. చేవేళ్ల, మొయినాబాద్ (రంగారెడ్డి జిల్లా).. మద్దూర్ (కొడంగల్ నియోజకవర్గం) దేవరకద్ర (మహబూబ్నగర్జిల్లా).. కేసముద్రం, స్టేషన్ ఘన్ పూర్ (వరంగల్ జిల్లా) అశ్వారావుపేట (కొత్తగూడెం జిల్లా).. ఏదులాపురం (ఖమ్మం జిల్లా) ఉన్నాయి. వీటిలో జనాభా, ఓటర్ల ప్రకారం డివిజన్ల ఏర్పాటుపై అధికారులు కసరత్తు షురూ చేశారు. నెలరోజుల్లో ఈ ప్రాసెస్ పూర్తి కానున్నట్లు సమాచారం. మరో వైపు హైదరాబాద్ శివారులో ఉన్న 58 గ్రామ పంచాయతీలను సైతం శివారు మున్సిపాలిటీల్లో సర్కారు విలీనం చేసింది. ఇక్కడ కూడా వార్డుల విభజన సాగుతున్నది. ఇవన్నీ నెలరోజుల్లో కొలిక్కి రానుండగా, పంచాయతీల వెంటే మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఎలాంటి సమస్య ఉండదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

**కొలిక్కి రానున్న రిజర్వేషన్లు**

లోకల్ బాడీల్లో బీసీ రిజర్వేషన్లు పెంచేందుకు ప్రభుత్వం ఇటీవల కులగణన చేపట్టింది. ఇందుకు సంబంధించిన డేటా ఎంట్రీ కూడా దాదాపు పూర్తయ్యింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బీసీ డెడికేటెడ్ కమిషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయగా వారంలోగా ప్రభుత్వానికి రిపోర్ట్ అందించనున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలిసింది. దాని ప్రకారం బీసీ రిజర్వేషన్లపై సర్కారు ప్రకటన చేయగానే పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మొదలుకానుంది. ఆ లెక్కనే పెరిగిన బీసీ రిజర్వేషన్ల ఆధారంగా మున్సిపాలిటీ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇవ్వవచ్చని అధికారయంత్రాంగం భావిస్తున్నది.

# మొదటి పరీక్ష పంచాయతీ ఎన్నికలే..!!

తెలుగు వెలుగు ప్రతినిధి

కొత్త సంవత్సరంలో మొదటి ఎన్నికలు, రాజకీయ పార్టీలకు మొదటి పరీక్ష పంచాయతీ ఎన్నికలే కానున్నాయి. ఇప్పటికే అధికారులు అన్ని పనులు దాదాపు పూర్తి చేశారు.సర్పంచులకు 30, వార్డు సభ్యులకు 20 గుర్తులు కూడా ఎంపిక చేశారు. ఇక వాటి ముద్రణకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. మరో వైపు ఆయా పార్టీలు సైతం పంచాయతీ ఎన్నికలకు కసరత్తు ప్రారంభించాయి.

**నూతన సంవత్సర వేడుకల నుంచే..**

ఇటీవల హుజూర్నగర్ నియోజకవర్గంలో ఒక గ్రామపంచాయతీ నాయకుడు తానే సర్పంచి అభ్యర్థినని ప్రకటించుకున్నాడు. తనకే పెద్ద నాయకుల ఆశీస్సులు ఉన్నాయని సదరు నాయకుడు సోషల్ మీడియా వేదికగా ప్రకటించుకోవడం ఆ మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఇలాంటి పరిస్థితి చాలా గ్రామపంచాయతీలలో ఉంది. కొన్నింట్లో నూతన సంవత్సర వేడుకలకు భారీగా ఖర్చు చేసి ఓటర్లను ఆకట్టుకునేందుకు విందులు కూడా ఏర్పాటు చేశారు. కొన్ని పంచాయతీలలో అధికార పార్టీ నాయకులలోనే ఇద్దరు, ముగ్గురు పోటీ పడుతున్నారు. పెద్ద నాయకులు వీరిలో ఎవరినీ నిలువరించే పరిస్థితి కూడా లేదు. ఆయా పంచాయతీలలో కొంత గందరగోళ పరిస్థితి నెలకొంది. ఇప్పటికే సీఎం నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు పార్టీ కోసం కష్టపడిన వారికే అవకాశాలు ఇస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ చాలా పంచాయతీల్లో అలా కాకుండా.. పార్టీలు మారి వచ్చిన వారే ముందు వరుసలో నిలిచిన పరిస్థితి కూడా ఉంది.

**ఎవరు గెలిచినా మనోడే**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయింది. మరో నాలుగు సంవత్సరాలు అధికారంలో ఉంటారు. ఆయా గ్రామాల పరిస్థితిని బట్టి పోటీ అధికంగా ఉన్న చోట నిర్ణయం వారికే వదిలేసి ఎవరు గెలిచినా వారు తమ పార్టీ అని చెప్పుకొనే పరిస్థితి ఉంది. ఇతర పార్టీల నుంచి గెలిచినా అధికార




పార్టీలోకి మారడం ఇటీవలి కాలంలో మామూలైంది. గతంలో కాంగ్రెస్ నుంచి గెలిచిన పురపాలక చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీ, వార్డు సభ్యులు అనేక మంది భారాస పార్టీలోకి వెళ్లిన సంగతి తెలిసిందే. వారిలో కొందరు తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. పోటీ గట్టిగా ఉండి, చర్చల వల్ల ఎవ్వరూ తగ్గని గ్రామాల్లో.. వారిని పోటీ పడనిచ్చి గెలిచిన అభ్యర్థిని పార్టీ అభ్యర్థి అని ప్రకటించాలన్న ప్రతిపాదన కూడా కొన్ని గ్రామాల నుంచి నాయకులే నియోజకవర్గస్థాయి నాయకులకు చెబుతున్న పరిస్థితులు ఉన్నాయి.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

హైదరాబాదు లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే జయంతిని జనవరి 3న ఆమె గౌరవార్థం తెలంగాణ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకోవడం, ఈ రోజును ఏటా "మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం"గా జరుపుకోనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేశారు.అంధకార భారతావనిలో మెరిసిన వేగుచుక్క సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. ఆమె బాలికా విద్యను ప్రోత్సహించి సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపడానికి కృషి చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,తెలంగాణ మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్, బండారి రాజు,కల్పన తదితరులు పాల్గొన్నారు.






## మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో ముందుకు సాగాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 3 తెలుగు వెలుగు :

శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ , డిఇఓ రేణుకాదేవి, జిల్లా అధికారులు, విద్యార్థినీలతో కలిసి జిల్లా కలెక్టర్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజల గావించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎందరో మహనీయులు భవిష్యత్తు తరాల నిమిత్తం ఎన్నో ఒడి దుడుకులను తట్టుకొని, తమ జీవితాలను త్యాగం చేసి ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇందులో భాగంగానే జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే సాంఘిక దురాచారాలను అరికడుతూనే.. మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన సంఘ సంస్కర్తలని కలెక్టర్ కొనియాడారు. మహిళలకు విద్య ద్వారానే సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని గ్రహించ గలుగుతారనే సదుద్దేశంతో 1848 సంవత్సరంలోనే మొట్ట మొదటి మహిళా పాఠశాలను నెలకొల్పి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తిని పొందిన సావిత్రిబాయి పూలే ప్రతి ఒక్కరికి ఆదర్శమని కలెక్టర్ తెలిపారు. సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థినీలకు కలెక్టర్ సూచించారు. సమాజంలో ఎలాంటి వివక్షకు తావునీయకుండా తమ హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించిన సావిత్రిబాయి పూలే కలలను నెరవేర్చవలసిన బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో కూడా కొన్ని విషయాల్లో వివక్షకు గురవుతున్న క్రమంలో వాటిని రూపుమాపాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఓ జయసుధ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, డిపిఆర్ఓ చెన్నమ్మ, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి , ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సత్తార్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.





# సావిత్రిబాయి పూలే జయంతి

ఘనంగా సావిత్రి బాయి పూలే 194 జయంతి..

నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు ఆధ్వర్యంలో వేడుకలు..

**తెలుగు వెలుగు కూసుమంచి**

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రం లో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యడవల్లి నాగరాజు ఆధ్వర్యంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ పాల్గొని..సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు..ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అభ్యున్నతికి ఆమె మార్గం చూపారన్నారు.బహుజనుల కోసం ఆమె కృషి చేశారని ఆయన అన్నారు..ఆమె జయంతి సందర్భంగా ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించడం హర్షించదగ్గ విషయం అని ఆయన పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్టిగుండ్ల విజయ్,మండల ఉపాధ్యక్షులు గోలుసు పవన్, కార్యదర్శి గుండు మహేష్,సోమనబోయిన సాయి నవీన్, కడియాల నరేష్,కమర్లపూడి అయ్యప్ప, జెర్రిపోతుల బాబి,మందడపు పృథ్వీ,తోట ధనుస్సు,పల్లపు రంగ,యడవల్లి అనిల్, రాచకొండ అయ్యప్ప,అశిప్,వెంకన్న మములోజు,దేవపోంగు నరేందర్,గట్టిగుండ్ల సురేందర్,గోపిదేశి సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

భారతీయ విద్య ఉద్యమం తలపెట్టిన తొలి వీరనారి సావిత్రిబాయి పూలే

పర్వతగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మరియు మాదిగ ఐక్య సంక్షేమ సంఘంమండల అధ్యక్షుడు బొట్ల భాస్కర్ మాట్లాడుతూ. మనదేశంలోమొట్టమొదటిసారి పాఠశాలను స్థాపించిన భారతీయ శిరోమణి చీకట్లో మగ్గుతున్న మహిళల స్వేచ్ఛకు పూల దారులు వేసిన వీరవనిత, దళిత బహుజన జనోదరణకు మహిళా విద్యకు జీవితం అంకితం చేసిన త్యాగ మూర్తి కనీస హక్కులను కాల రాస్తుంటే పోరాడిన ఉద్యమ ప్రభాత ప్రగతిశీల నారీ అన్నారు.ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి జిల్లా ధర్మయ్య మాదిగ మాట్లాడుతూ తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే దగ్గర ఓనమాలు దిద్ది ఉన్నత విద్యను అభ్యసించి భర్త అడుగుజాడలో నడుస్తూ చదువు నేర్పేందుకు కంకణం కట్టుకున్న తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే ఎన్నో అవమానాలను ఎదుర్కొని అసమానతలను అధిగమించ

**సమరస్యతను నెలకొల్పిన మహిళా మూర్తి**

ఆడపిల్ల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్యమూర్తి, సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్ సింగారపు రమేష్, చల్ల రాజు , చిర్ర సురేష్, వీరపాక వెంకన్న, చిన్న పెల్లి అనిల్, పసుల కుమార్, వెంకటస్వామి, కాసర్ల రాములు, జిల్లా యాకయ్య , తదితరులు పాల్గొన్నారు



# సావిత్రీభాయి పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళి అర్పించిన

వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

సావిత్రీభాయి పూలే జయంతి సందర్భంగా హనుమకొండ కలెక్టర్ కాన్ఫెరెన్స్ హాల్ లో ఆమె చిత్రపటానికి నివాళి అర్పించిన వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కుడా ఛైర్మన్ తో పాటు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ ప్రవీణ్య మరియు మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పలువురు ఉన్నారు. సందర్భంగా కుడా ఛైర్మన్ పలువురు ఉపాధ్యాయునిలకు శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. సావిత్రీభాయి పూలే జయంతిని ఇక నుంచి మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ జయంతి రోజును స్టేట్ ఫంక్షన్ గా జరపాలని నిర్ణయించిందని ఈ సందర్భంగా తెలిపారు.



# ఘనంగా 194వ సావిత్రి భాయ్ ఫులే జయంతి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు బొల్లరపు దివాకర్ ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ పూలే గారి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ దేశ తొలి ఉపాధ్యాయురాలిగా మహిళలు చదువుకుంటేనే ఆ ఇంటికి వెలుగు అని చాటిన ధీశాలి సావిత్రి భాయ్ ఫులే గారు . సావిత్రిబాయి పూలే గారు సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా నిలబడి దేశంలో మొదటి మహిళా పాఠాలకు పునాదులు వేశారు .అత్యంత గౌరవనీయమైన మహిళా ఉపాధ్యాయుల్లో ఒకరైన సావిత్రీబాయి గారు విద్య ద్వారా స్త్రీలు మరియు అంటరానివారి అభ్యున్నతికి తన జీవితాన్ని పూర్తిగా అంకితం చేశారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు దుమల గంగారం., ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్. అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు బొనగిరి కిషన్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నక్క సమేష్ జిల్లా ప్రచార కార్యదర్శి కొల్లూరు సురేందర్ ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి చిర్ర లక్ష్మణ్ జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జి నక్క సతీష్ కో ఇన్చార్జి పోడేటి సునీల్ అర్బన్ మండల ముఖ్య సలహాదారులు సంగేపు ముత్తు, తదితరులు పాల్గొన్నారు



# తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే 194 వ జయంతి

**తెలుగు వెలుగు కూసుమంచి**

సందర్భంగా ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన నాయకులు. సంగారెడ్డి జిల్లా కేంద్రం లో సావిత్రి బాయి పూలే 194 వ జయంతి సందర్భంగా సావిత్రి బాయి పూలే విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఫోరమ్ నాయకులు.ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ, స్వాతంత్రనికి పూర్వమే భారత దేశంలో అణగారిన వర్గాల సామాజిక హక్కుల కోసం మహిళా అభ్యుదయం కోసం మహిళల విద్య కోసం కృషి చేసిన సంఘ సంస్కర్తగా,తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి పూలే దేశ చరిత్రలో నిలిచారాని ఆమె ఆశయం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకం అని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, కోశాధికారి తిమ్మాగాళ్ల ప్రమీల, సహా కార్యదర్శి గడ్డం పాండురంగం, కార్యవర్గ సభ్యులు తిమ్మాగాళ్ల రాజు, నాయకులు మేకల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# విద్యా ప్రదాత మహాత్మా సావిత్రి బాయి పూలే , సావిత్రి భాయి పూలే జీవిత చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్పించాలి..

కాయితి శంకర్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు

**తెలుగు వెలుగు ప్రతినిధి.రాయికల్ జనవరి 03:**

సావిత్రి భాయి పూలే జీవితను పాఠ్యాంశాల్లో చేర్పించాలని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ అన్నారు.రాయికల్ పట్టణంలోని అంబెద్కర్ చౌరస్తాలో శుక్రవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎస్సి వెల్పేర్ అసోసియోషన్ జిల్లా అధ్యక్షులు కాయితి శంకర్ ముఖ్య అతిథిగా హాజరైనారు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు అనంతరం కాయితి శంకర్ మాట్లాడుతు మహాత్మా సావిత్రి బాయి పూలే బుడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహిళలకు చదువు చెప్పిన భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు అని ఆమెఅం జీవితాన్ని దరూ ఆదర్శంగా తీసుకోవాలని అయన పిలుపునిచ్చారు భర్త మహాత్మా జ్యోతి రావు పూలే సహకారంతో విద్య నేర్చుకుని అనేక మంది నిరుపేద మహిళలకు మహిళా పాఠశాలలు పెట్టి చదువు నేర్పించిన చదువుల తల్లి ఆమె అని సాంప్రదాయ అగ్రవర్ణాలు ఆమెను నిత్యం దూర్భాషలాడుతూ బురద నీళ్లు కొట్టినా అవమానించిన మొక్కవోని దీక్షతో అనేక పాఠశాలలు స్థాపించి చుదువు నేర్పించారు ఆమె మహిళా సంస్కరణలకు మొట్టమొదటిగా నాంది పలికిన సావిత్రి బాయి జయంతిని కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాద్యాయ దినోత్సవంగా ప్రటించడం హర్షణీయం అన్నారు ఈ కార్యక్రమంలో... బాపురపు నర్సయ్య ,మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి వేల్పుల ప్రవీణ్,మాల మాల మహానాడు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జానాగోపి మాల మహానాడు జిల్లా కార్యదర్శి చెలిమెల మల్లేశం మాజీ సర్పంచ్ రెబ్బాష్ మల్లయ్య ,మహమ్మద్ ఇంతియాజ్,అంబెద్కర్ ఆశయ సాధన సమితి వ్యవస్థకులు చింతకుంట సాయికుమార్ అంబెద్కర్ రిస్ట్ ఉపాధ్యాయుల వేల్పుల గంగరాజం తాజా మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి కొత్తపల్లి గోపాల్ లింగపల్లి రాజేష్ బిజెపి నాయకులు బన్న సంజీవ్ ఆత్రం రవిందర్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సామాజిక విప్లవకారిణి సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు

**కొడిమ్యాల:జనవరి03(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సిహెచ్. జైపాల్ రెడ్డి అధ్యాపకులతో కలిసి సావిత్రి సావిత్రిబాయి పూలే చిత్రపటంకు పూలమాలవేసి నివాళులర్పించారు.మహాత్మ జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి పూలే బాలికల విద్య కోసం ఎనలేని కృషి చేసిందన్నారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. తిరుపతి మాట్లాడుతూ దేశంలో తొలిసారిగా బేటి పడావో అంటూ బాలికల విద్య కోసం పరితపించి సావిత్రిబాయి పూలే తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా ప్రసిద్ధికెక్కినారని కొనియాడారు. నాటి సమాజంలో సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప త్యాగశీలి సావిత్రిబాయి పూలేను నేటి విద్యార్థులు స్ఫూర్తి తీసుకోవాలని సూచించారు.తదనంతరం అధ్యాపకులు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కళాశాలకు చెందిన మహిళ లెక్చరర్లు జయశీల,దీక్షిత లను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రమోద్ కుమార్, బాలకృష్ణ రెడ్డి,అనిల్ కుమార్, నర్సయ్య,సుమన్ ప్రవీణ్, విద్యార్థులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.





# సీసీ రోడ్ల కు శంకుస్థాపన చేసిన

భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జక్కేపల్లి ఎస్సీ కాలనీలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కూసుమంచి

మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ శ్రీ భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**తెలుగు వెలుగు కూసుమంచి**

కూసుమంచి మండలంలోని జక్కేపల్లి ఎస్సీ కాలనీలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి కృషితో మంజూరైన 15 లక్షల అంతర్గత సీసీ రోడ్లకు ఈ రోజున కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి శ్రీ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొరవి వెంకటరత్నం చాట్ల పరుశురాం బాదావత్ రవి నాయక్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈగల పార్టీ నాగేశ్వరరావు గంట కృష్ణ గంపల రాజేష్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి.

సంగారెడ్డి జిల్లా కంకోల్ గ్రామంలో తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో సావిత్రి భాయీ పూలె గారి జయంతి ఉత్సవాలను ఊరూరా , వాడవాడలా ఘనంగా జరుపు కుంటున్నాము. ఈ సందర్భంగా. తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఇదే తరుణంలో తెలంగాణ ప్రభుత్వం ఈ పర్వదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించడం శుభసూచకం.. బీసీ మహిళా సాధికారతను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వానికి ఈ సందర్భంగా శుభాభివందనాలు ..!నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని కొన్ని ముఖ్యమైన ఘట్టాలను ప్రజలకు తెలియజేయాల్సిన నిమిత్తమై మీకు అందజేయడం జరుగుతుంది..భారతీయ సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి మన సావిత్రిబాయి పూలెగారు ..సావిత్రిబాయి గారు ప్రముఖ సంఘసంస్కర్త అయిన ప్రముఖ జ్యోతిరావు పూలే భార్య.కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అమ్మ సావిత్రిబాయి పూలె..



# సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, కుల వివక్ష, పితృస్వామిక పీడలపై పోరాడిన వీరనారి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పేర్కొన్నారు...శుక్రవారం సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు...ఈ సందర్భంగా పూలె దంపతుల సేవలను త్యాగాలను గుర్తు చేసుకున్నారు... కార్యక్రమంలో మాజీ సీడీసీ ఛైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు మండల పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...



# ఘనంగా సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు.

**జనవరి:03(తెలుగు వెలుగు).**

స్త్రీల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహనీయరాలు సావిత్రిబాయి పూలే అని వారి ఆశయాల కొనసాగింపులో నేటి యువత ముందుకు రావాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పేట భాస్కర్ పిలుపునిచ్చారు.శుక్రవారం రోజున కొడిమ్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే జయంతోత్సవాలను సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు విద్యనే ప్రధాన ఆయుధమని నమ్మి ఉద్యమించిన మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రి బాయి పూలే అని మహిళలకు విద్యా అదించడంలో తొలితరం ఉపాధ్యాయురాలుగా అనేక అవమానలకు గురైన దిగమింగి చదువులు నేర్పిన చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అని సమాజమే తమ పిల్లలుగా బావించి పిల్లలే వద్దనుకొన్న త్యాగమూర్తులు పూలే దంపతులు అని పేట భాస్కర్ కొనియాడారు.



# ఆడపిల్లలకు ఆధునిక విద్య అందించాలి..!

## ..మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు

. తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ . జనవరి 3.

పురుషులతో సమానంగా ఆడపిల్లలకు ఆధునిక విద్య అందించాలనే లక్ష్యంతో సావిత్రిబాయి తన జీవితాన్ని అర్పించారని మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు.శుక్రవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులు పద్మజ, పాతిమబేగం, వనిత, తిరుమల, పద్మ, తరంగిణి, రజిత,హైమవతి,హర్షియ, స్వరూప లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించి, అణచివేత కు గురైన వర్గాలకు న్యాయం దక్కేందుకు సావిత్రిబాయి తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ జడ్ సి లు మ్యాకల రమేష్,కార్యదర్శి కడకుంట్ల నరేష్,క్లబ్ సభ్యులు వాసం ప్రసాద్, బొమ్మకంటి నవీన్,ఎర్ర సుమన్,జిల్లాల సూర్యం రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పొన్నం రమేష్,శ్రీనివాస్, ఉపాధ్యాయులు పారిపెల్లి గంగాధర్,సత్యం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# వీరనారి మన సావిత్రిబాయి పూలే జయంతి

తెలుగు వెలుగు ఖమ్మం స్టాపర్

ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆఫీసులో వీరనారిమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించుకున్నాం ఏదైతే సావిత్రిబాయి పూలే సమాజం కోసం మహిళల్లో కూడా ఆనాడు చేసినటువంటి త్యాగాలను గుర్తు చేసుకుంటూ సమాజంలో మహిళలు కూడా సగవరవంగాజీవించగలిగే హక్కు మరియు దేశం కోసం త్యాగం చేసినటువంటి మహిళలోకానికి ఏలుకోవాలని చాకలి ఐలమ్మ గాని సావిత్రిబాయి పూలే గాని రమాబాయి గాని వారు ఏది అయితే మహిళలు కూడా స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవించగలిగే హక్కు వచ్చినప్పుడు నిజమైన స్వతంత్రం వస్తుందని వచ్చిందని పేర్కొనడం జరిగింది మహిళలపై జరుగుతున్నటువంటి అత్యాచారాలు మర్డర్లు మానాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చట్టాలు రూపొందించాలని వాటిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఇప్పటికైనా వాళ్లకు జరుగుతున్నటువంటి అన్యాయాలపై ప్రత్యేక చట్టాలను అమలు చేయాలని ఈ సందర్భంగా వాళ్లు కొనియాడారు ఏదైతే దేశం కోసం పోరాడినటువంటి మహిళలు నేటి తరాలకు భావితరాలకు ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారికి పూలమాలవేసి వారి చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారికి సగరువంగా జీవించగలిగే హక్కు స్వేచ్ఛ సమానత్వం ఉండాలని మహిళకు కేటాయించిన 33% రిజర్వేషన్లను అమలు చేయాలని ప్రభుత్వాలు అమలు చేయాలని పూలే బాయి జయంతి సందర్భంగా వారికి పూలమాలలు వేసి వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారికి జయంతి సందర్భంగా గిరిజన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర కిషన్ నాయక్ మరియు ధరావత్తు రమేష్ నాయక్ వివిధ ప్రజా సంఘాలు మహిళా సంఘాలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది




# సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 03

భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు రాష్ట్ర నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# కేటీఆర్ కు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్లు...

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి,సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావుని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తదితరులు.



# సంగారెడ్డి జిల్లా పోలీసుల సంయుక్త ఆపరేషన్లో గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం.

**జహీరాబాద్ సబ్-డివిజన్ పోలీసులు నిర్వహించిన మెగా వెహికిల్ చెక్కింగ్ నందు సుమారు 30 లక్షల విలువ గల 110 కిలోల నిషేధిత ఎండు గంజాయి స్వాధీనం.**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్**

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి



ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం సంగారెడ్డి నందు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్. గారు మాట్లాడుతూ.. నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు తేది: 03-01-2025 నాడు తెల్లవారు జామున జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్ గారి ఆదేశానుసారం జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శివలింగం, టౌన్ ఎస్ఐ కాశీనాథ్, రూరల్ ఎస్ఐ ప్రసాద్ రావ్, చిరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి మరియు సబ్-డివిజన్ సిబ్బందితో కలిసి జహీరాబాద్ శివారులో గల పాత ఆర్టీవో చెక్పోస్ట్ సమీపంలో యన్.హెచ్.65 బై పాస్ రోడ్డు పై మెగా వెహికిల్ చెక్కింగ్ చేస్తుండగా ఉదయం సుమారు 7:15 నిమిషాలకు సమయంలో హైదరాబాద్ నుండి ముంబై వైపు వెళ్తున్న ఒక కారు నెంబర్ %వీ౨43శ%4796 గల దానిని ఆపడానికి ప్రయత్నించగా అట్టి కార్ డ్రైవర్ తన కారును ఆపకుండా పారిపోతూ కొద్ది దూరం వెళ్ళి కారును వదిలి అందులో ముగ్గురు వ్యక్తులు పారిపోగా, ఇద్దరు వ్యక్తులు పట్టుకోవడం జరిగింది. 1) మహమ్మద్ అక్బర్ తండ్రి మహబూబ్, వయస్సు: 22 సంవత్సరాలు, వృత్తి: కూలిపని, నివాసము శాంతినగర్, జహీరాబాద్. 2) మహమ్మద్ సల్మాన్ తండ్రి మహబూబ్ వయస్సు: 24 సంవత్సరాలు, వృత్తి: కూలిపని, నివాసం: శాంతినగర్, జహీరాబాద్. పారిపోయిన వారిలో వీరి అన్న ఇస్మాయిల్ అతని అనుచరులు మహబూబ్, రజాక్ లు ఉన్నారు. పై వ్యక్తులు నవాజ్ మరియు షబ్బీర్ ల ఆదేశానుసారం, వారు ఇచ్చిన మారుతి షిఫ్ట్ కార్ నెంబర్ %వీ౨43శ%4796 గలదానిలో ఒరిస్సా బోర్డర్ ఉండి 110 కిలోల ఎండు గంజాయిని తీసుకొని వస్తూ ఉండగా, నవాజ్ మరియు షబ్బీర్ ముందు సిల్వర్ కలర్ ఇన్నోవా కారులో సిగ్నల్ ఇస్తూ వెళ్తుండగా వారిని వెంబడిస్తూ ముంబైకి గంజాయి అక్రమ రవాణా చేస్తుండగా ఈ రోజు మెగా వెహికిల్ చెక్కింగ్ నందు 110 కిలోల ఎండు గంజాయి, ఇద్దరు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది అన్నారు. సీజ్ చేసిన గంజాయి 27-ప్యాకెట్లు, ఒక్కొక్క ప్యాకెట్ సుమారు 4-కిలోలు కలదు, పై వ్యక్తుల నుండి రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని, జహీరాబాద్ టౌన్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్ కు తరలించడం జరుగుతుంది అన్నారు.జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను సాగు, సరఫరా చేసిన సంగారెడ్డి జిల్లా %టా-చీఖఎ% నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇట్టి కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినంచారు. ఈ ప్రెస్ మీట్ నందు అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, %ట-చీఖఎ% డియస్పి పుష్పన్ కుమార్, జహీరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం, ఎస్ఐ కాశీనాథ్, ప్రసాద్ రావ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలి యాదవులకు

**యాదవులకు జనాభా ప్రాతిపదికగా చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించాలి**

**అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వక్తల డిమాండ్**

తెలుగు వెలుగు ఖమ్మం

బీసీ కులాలలో అధిక జనాభా గలిగిన యాదవులను పార్టీలు, ప్రభుత్వాలుఎన్నికల సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుని, గద్దెనెక్కిన తర్వాత యాదవులకు పదవులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఈ విషయాన్ని సహించేది లేదని, భవిష్యత్తులో ఇదేవిధంగా నిర్లక్ష్యం చేస్తే ప్రతిఘటన తప్పదని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి రమేష్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ యాదవ్ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పార్టీలను ఉద్దేశించి హెచ్చరించారు. ఈరోజు హైదరాబాద్ శుభం కన్వెన్షన్ హాల్ లో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. తెలంగాణ జనాభాలో దాదాపు 20 శాతం ఉన్న యాదవులకు చట్ట సభలలో గాని రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలో గాని, జిల్లాస్థాయి పదవులలో గాని నేటి ప్రభుత్వం అవకాశం కల్పించడం లేదని, గత ప్రభుత్వంలోనే కనీసం గుడ్డిలో మెల్లగా అన్నట్లు అవకాశాలు వచ్చాయని, ఈనాటి అధికారపార్టీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని, ఇదే విధంగా కొనసాగితే రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో తమ సత్తా చూపక తప్పదని, వెంటనే రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులను, జిల్లాస్థాయి పదవులను ప్రకటించాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో యాదవులకు గొర్రెలకు బదులు నగదు పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని, 50 సంవత్సరాలు నిండిన గొర్రెల పెంపకం దారులకు ఆసరా పెన్షన్ కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన వారికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యవర్గ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ 2025 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో చింతల రవీందర్ యాదవ్, ఈశ్వరమ్మ, మహబూబ్ నగర్ నుండి శ్రీనివాస్ యాదవ్, మేకల రాజేందర్, బొంతు శ్రీదేవి యాదవ్, గొర్ల యశ్వంత్, బమ్మిడి శ్రీనివాస్ పోచబోయిన శ్రీహరి, మైల్ కోల్ మహేందర్, శేఖర్ యాదవ్, యడ్ల హరిబాబు, తోడేటి లింగరాజు, పల్లెబోయిన శ్రీనివాస్ వేల్పుల రవికుమార్, మేకల మల్లికార్జునరావు మరియు జిల్లాల నుండి యాదవ మహాసభ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.







# ఘనంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

మహిళా విద్యకు సావిత్రీబాయి పూలే చేసిన సేవలకు గుర్తింపుగా సావిత్రీబాయి పూలే జయంతి ( 03/01/2025 )ని ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించింది. కాబట్టి తేదీ: 03.01.2025న ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం పండుగలా నిర్వహించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీ చంద్రశేఖర్ గారు, డిఆర్ఓ శ్రీమతి పద్మజ గారు జిల్లా విద్యాధికారి శ్రీ ఎస్ వెంకటేశ్వర్లు గారు సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్లు, జిల్లా సైన్స్ అధికారి మరియు జిల్లాలోని పలు పాఠశాలల నుంచి హాజరైన మహిళా ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.సంఘ సంస్కారిని, తొలి మహిళా గురువు శ్రీమతి సావిత్రిబాయి పూలే విద్యా రంగానికి చేసిన సేవలను కొనియాడుతూ వారి జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని పలువురు మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించడం జరిగింది. జిల్లాలోని అన్ని పాఠశాలలలో ప్రభుత్వ ఆదేశానుసారం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.






# శంకర్పల్లి మున్సిపల్ లో ఇస్తామా ఏర్పాటు

## మున్సిపల్ చైర్పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్

తెలుగు వెలుగు జనవరి 3

శంకర్పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాతా విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 4 .5 తేదీలలో ఇస్లాం ఆవశ్యకతపై కార్యక్రమం ఉంటుంది ఈ కార్యక్రమానికి రానున్న ముస్లిం సోదరులకు ప్రభుత్వం ముస్లిం సోదరులు వచ్చేవారికి కోసం రెండు ఆసుపత్రిలో 7 క్లినిక్లను ఏర్పాటు చేస్తున్నారు. కోటి లీటర్ల సామర్థ్యం గల ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి 500 మంది పోలీసులు బందోబస్తు పాల్గొంటారు నలుగురు ఏసీపీలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు 800 బస్సులు 3000 కార్లు 20000 బైకులు కోసం పార్కింగ్ సిద్ధం చేశారు శుక్రవారం నుండి 5 వరకు ట్రాఫిక్ లో మళ్ళిస్తున్నట్లు వివరించారు తాడూర్ వికారాబాద్ నుంచి శంకర్పల్లి మీదుగా పటాన్చెరు వెళ్లే భారీ వాహనాలు మొహం పేట్ విధిగా సదాస్పెట్ నుంచి సంగారెడ్డి పటాన్చెరు వెళ్లాలని చెప్పారు



# ఐఐటీలు ఆవిష్కరణలకు కేంద్రాలు:

## బట్టి విక్రమార్క, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి.







**ఐఐటీలు కేవలం విద్యా సంస్థలు కాదు... దేశ నిర్మాణ కేంద్రాలు.**

**అద్భుతమైన ఆవిష్కరణలకు వేదిక ఐఐటి హైదరాబాద్.**

**ఐఐటి హైదరాబాద్(కంది )లో ఆస్ట్రేలియా ఇండియా క్రిటికల్ మినరల్స్ వర్క్ షాప్ ని ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి.**

**సంగారెడ్డి, జనవరి 03:-తెలుగు వెలుగు ప్రతినిధి**

ఐఐటీలు అద్భుత ఆవిష్కరణలకు కేంద్రాలుగా మారాయి అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం ఐఐటి హైదరాబాద్ (కంది) లో నిర్వహించిన ఆస్ట్రేలియా- ఇండియా క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ హబ్ వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఐటి హైదరాబాద్ అద్భుతమైన ఆవిష్కరణల కు చిరునామా గా మారిందన్నారు. ఐఐటి హైదరాబాద్ విద్యార్థుల, దేశ భవిష్యత్తుకు కలల కర్మాగారం అన్నారు.ఐఐటీలు కేవలం విద్యాసంస్థలు మాత్రమే కాదు దేశ నిర్మాణానికి వేదికలు అని ఐఐటి హైదరాబాదులో ఇప్పటివరకు 11,500 పరిశోధన ప్రచురణలు, 320 పైగా పేటెంట్లు మరియు స్టార్టప్పుల ద్వారా 1500 కోట్ల ఆదాయాన్ని ఆర్జించడం గొప్ప విషయం అన్నారు.ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ హబ్ కింద మోనాష్ యూనివర్సిటీ సహకారంతో చేపట్టిన కార్యక్రమాలు కేవలం తెలంగాణకే కాదు భారతదేశానికే కాదు ప్రపంచానికే కీలకం గా మారనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని రూపొందించడంలో ఈ వర్క్ షాప్ సహకార స్ఫూర్తి కి అద్దం పడుతుంది అన్నారు.భారతదేశంలో ఐఐటీలకు ఆద్యుడు మన దేశ మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని అన్నారు. ఐఐటీల ను ఆధునిక భారతదేశ దేవాలయాలుగా నెహ్రూ అభివర్ణించినట్లు తెలిపారు. భారతదేశంలోసైన్స్ అండ్ టెక్నాలజీ పేదరికం, అసమాన తలపై పోరాడడానికి అవసరమైన సాధనాలుగా ఐఐటీలను నెహ్రూ పేర్కొన్నారు అన్నారు.ఐఐటి హైదరాబాద్ ఏర్పాటులో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, దివంగత కాంగ్రెస్ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కీలకపాత్ర పోషించారు.. వారి నాయకత్వంలో ఐఐటి హైదరాబాద్ కు పునాదులు పడ్డాయి అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఒక గొప్ప రాజకీయ నాయకుడు తో పాటు గొప్ప సంఘసంస్కర్త అన్నారు రాష్ట్రంలో విద్య వైద్య సౌకర్యాల మెరుగు కోసం నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపడం కోసం విద్యా వైద్య రంగాల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందన్నారు. ఐఐటి హైదరాబాద్ ఏర్పాటు చేసే సమయంలో ఎమ్మెల్సీగా నేను భాగస్వామిని కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణలో క్లిష్టమైన ఖనిజాలను వెలికి తీసేందుకు సమర్థవంతమైన మార్గాలు కనుగొనడం, స్థిరమైన మైనింగ్ పద్ధతులు అవసరమని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు.అందుకోసమే తెలంగాణ ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా పరిశోధన. వాటి సంబంధిత సైన్స్ ఆధార కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.క్లిష్టమైన ఖనిజాలు పారిశ్రామిక ముడి పదార్థాలు మాత్రమే కాదు అని అవి హరిత ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి ఉపయోగపడతాయి అన్నారు.సోలార్ పవర్ ప్యానెల్స్, విండ్ టర్బైన్లు, ప్రతి ఎలక్ట్రిక్ వాహనం, విద్యుత్తు నిల్వ బ్యాటరీలు వంటివి క్లిష్టమైన ఖనిజాల ద్వారానే తయారవుతాయన్నారు.2030 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని రాష్ట్రంలో ఉత్పత్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీని భవిష్యత్తు ఇంధనం గా ప్రభుత్వాలు భావిస్తున్నట్లు తెలిపారు.ఆవిష్కరణల ప్రోత్సాహానికి సుస్థిరతకు తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుంది అన్నారు.ఐఐటీల ఆలోచనలు పరిశ్రమలను పునర్ నిర్వచిస్తాయి, ఆర్థిక వ్యవస్థలను పునర్మిస్తాయి అన్నారు.గ్రీన్ ఎనర్జీ, స్థిరమైన టెక్నాలజీ, శాస్త్రీయ ఆవిష్కరణలలో దేశంలో మొదటి స్థానంలో నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ %దీ రా% మూర్తి, డైరెక్టర్, %××ు% హైదరాబాద్, గౌరవ అతిథి, %వీం% హిల్లరీ మెక్‌గేచీ, కాన్సుల్ జనరల్, ఆస్ట్రేలియన్ కాన్సులేట్-జనరల్ బెంగళూరు, %వీతీ% గోపాల్ బాగ్లే, భారతదేశ హైకమిషనర్, ఆస్ట్రేలియా (ఆన్‌లైన్), %వీతీ% దినేష్ మహూర్, జాయింట్ సెక్రటరీ, గనుల మంత్రిత్వ శాఖ %వీతీ% బలరాం నాయక్, సింగరేణి కాలరీస్ %జవీణ%,ప్రొఫెసర్ మోహన్ యెల్లిశెట్టి, మోనాష్ విశ్వవిద్యాలయం, ప్రొఫెసర్ నరసింహ మంగదొడ్డి, %××ు% హైదరాబాద్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫారం మార్చాలని వినతి పత్రం అందజేత

**తెలుగు వెలుగు కూసుమంచి**

బచ్చోడు సెంటర్లో ఉన్న 100 కేవి ట్రాన్స్ఫర్ ట్రాన్స్ఫర్ మార్చాలని. ఎస్సీ కాలనీలో ఉన్న 11 కె.వి లైన్ త్వరగా మార్చాలని ఈరోజు కూసుమంచి ఏడి కోక్య నాయక్ గారికి. బచ్చోడు ఏఈ మహేష్ గార్లకు పనులను త్వరగా పూర్తి చేయాలని వినతిపత్రం ఇవ్వటం జరిగింది.ఏ డి ఈ కోక్య నాయక్ గారు వెంటనే స్పందించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని మరియు ఎస్సీ కాలనీలో గతంలో పనిచేసి ఆగిపోయినటువంటి 11 కెవి లైన్ వెంటనే మార్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని బచ్చోడు విద్యుత్ ఏఈ మహేష్ గారికి వెంటనే పనులు పూర్తి చేయాలని వివరించడం జరిగింది. గ్రామంలో మెయిన్ రోడ్డు కి స్తంభాల మీదికి వీధిలైట్లు కనిపించకుండా చీకటి మయంగా ఉన్న చెట్లని తొలగించాలని ఏడీఈ గారు అన్నారు.సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని శంకుస్థాపనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి కూడా విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని నిర్ణయించటం జరిగింది.వినతి పత్రం ఇచ్చిన వారిలో అఖిలపక్ష నాయకులు ఆమంచి దయాకర్, జక్కుల యాదగిరి, తిమ్మిడి హనుమంతరావు తదితరులు.



# ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్‌లో చల్ల సముద్రం విద్యార్థుల ఘనత

**భద్రాద్రి కొత్తగూడెం తెలుగు వెలుగు జిల్లా బ్యూరో**

ఇల్లందు మండలం చల్ల సముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిష్టాత్మక ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్‌లో తమ ప్రతిభను చాటుకున్నారు. మండల స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి పాఠశాల గౌరవాన్ని మరింత మెరుగుపరచారు.అలాగే, ఇంగ్లీష్ ఒలింపియాడ్ పరీక్షలో ద్వితీయ బహుమతి సాధించిన బి. వినయ్ కుమార్ మరియు బి. దినేష్ కుమార్ తమ కృషి, సామర్థ్యాన్ని ప్రదర్శించారు. ఈ విజయాలు విద్యార్థుల దృఢ సంకల్పానికి, ఉపాధ్యాయుల మార్గదర్శకతకు, తల్లిదండ్రుల ప్రోత్సాహానికి నిదర్శనం.

**ఇంగ్లీష్ భాషపై ఎంఈఓ స్వామి సూచన:**

ఈ సందర్భంగా మండల విద్యాధికారి (ఎంఈఓ) స్వామి మాట్లాడుతూ, విద్యార్థులు ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించడమే కాకుండా, దానిని ప్రతిదిన జీవితంలో ఉపయోగించే భాషగా మార్చుకోవాలన్నారు. ఇది వారి భవిష్యత్ ప్రగతికి అత్యంత కీలకమని, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు పొందేందుకు ఆవశ్యకమని ఆయన అన్నారు.పాఠశాల యాజమాన్యం ఈ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ, మరింత విజయాలు సాధించేందుకు శుభాకాంక్షలు తెలిపింది.

**కార్యక్రమంలో పాల్గొన్న వారు:**

ఈ విజయ వేడుకలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కల్పన, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సైదులు, సరోజ సహా ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన

## ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 03**

నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో ఈరోజు నారాయణఖేడ్ మండల పరిధిలోని పంచగమ గ్రామానికి చెందిన రమేష్ రెడ్డి గారి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయినా 23.000 వేల రూపాయలను చెక్కును లబ్ధిదారునికి అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు వెంకట్ రెడ్డి,పండరి,శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ఇజ్తిమా గాహ్ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన

## చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

**తెలుగు వెలుగు జనవరి 3 శంకర్‌పల్లి**

శంకర్‌పల్లి పట్టణ పరిధి అతిథి గ్రౌండ్ లో (నేడు, రేపు) శని, ఆది రోజులలో జరిగే ఇజ్తిమా గాహ్ కార్యక్రమ ఏర్పాట్లను శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు ఇబ్బందులు కలగకుండా అధికారులంతా సమన్వయంతో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, కో ఆప్షన్ సభ్యుడు మహమూద్ ఉన్నారు.



# తొలి భారతీయ మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఘన నివాళులర్పించిన

## తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్ మాదిగ

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి జనవరి 03**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం దగ్గర సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల ఘన నివాళులర్పించారు.తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజయ్య మాదిగ మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలే (1831 జనవరి 3%-% 1897 మార్చి 10) భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని,రచయిత్రి,ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి.ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది,కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా,శూద్రుల, అస్పృశ్యుల,మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు.నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది.సమాజంలోని కులతత్వం,పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు.కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు,పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని అన్నారు,ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, మాణిక్ మాదిగ,తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ సాయ కార్యదర్శి చిలక గంగారాం మాదిగ,తడ్కల్ క్లస్టర్ డప్పుల అధ్యక్షులు యం.యాదయ్య మాదిగ,ఉపాధ్యక్షులు మోషే మాదిగ,డప్పుల ప్రధాన కార్యదర్శి లింగల గంగారం మాదిగ,జమ్గి (బి)గ్రామ అధ్యక్షులు జబ్బ సాయిలు,ఘణపూర్ అధ్యక్షులు శ్రీను మాదిగ,చాప్టా (బి) గ్రామ ఉపాధ్యక్షులు మోజెస్ మాదిగ శ్రీకాంత్ మాదిగ,దేవదాస్ మాదిగ, మనోహర్ మాదిగ,సాయిలు మాదిగ,మైత్రి రాజు మాదిగ,మొగులయ్య మాదిగ,యోహాను మాదిగ,తదితరులు పాల్గొన్నారు.





# మాజీ మంత్రి హరీష్ రావు గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 03**

తెలంగాణ రాష్ట్రం మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు గారిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ ఉపాధ్యక్షుడు నర్సింలు యాదవ్, మాజీ సర్పంచ్ రాజు, నాయకులు గోపాల్ యాదవ్, మహేష్ యాదవ్, సంగారెడ్డి, గణేష్ తదితరులు ఉన్నారు.



# జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

## ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 03**

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గారిని కలెక్టర్ కార్యాలయంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు



# డీటీఫ్ డైరీలు క్యాలెండర్ ఆవిష్కరణ

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

ఉపాధ్యాయులకు దిక్సూచిగా డైరీలు క్యాలెండర్లు ఉపయోగపడతాయనిఎంఈఓ గాయపు లింగారెడ్డి అన్నారు పర్వతగిరి జడ్. పి. హెచ్. స్ పాఠశాల ఆవరణలో భోజనం విరామం సమయంలో డిటిఎఫ్ డైరీ క్యాలెండర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్వీసులకుసంబంధించినటువంటి వాటిని వివరంగా డైరీ రూపంలో పొందుపరచడం జరిగింది అన్నారు. నూతనంగా ఉపాధ్యాయా వృత్తిలోకి వచ్చిన వారితో పాటు ప్రతి ఉపాధ్యాయునికి జీవో ల పట్ల అవగాహన ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు అంకిత బావం తో పనిచేయాలాన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు మహంకాళి రామస్వామి మాట్లాడుతూ పెండింగ్ డి ఏ లను వెంటనే విడుదల చేయాలనీ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జెడ్పిహేచెస్ పాఠశాల పర్వతగిరి ప్రధాన ఉపాధ్యాయులు పాక రమేశబాబు, ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానాఉపాధ్యాయులు ఎ. వెంకటరమణారెడ్డి, మండల ప్రధానా కార్యదదర్శి బోలుగొడ్డు శ్రీధర్, మండల ఉపాధ్యక్షులు పో శాలచంద్రశేర్, గాదే ఎల్లరాజు, గుగులోతు కిషన్, శ్రీధర్, శుభాషిణి, లలితదేవి, ప్రసాద్, నవీన్, రాజు, స్వామి, మొదలగువారు పాల్గొన్నారు



# మృతుల కుటుంబాలకు పరామర్శించిన

## బొంపెలి దేవేందర్ రావు

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

పర్వతగిరి మండల పరిధిలోని మాల్య తండ గ్రామంలో పాల్యా రాజారాం మరియు బానోతు సాలి అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రగాఢ సానుభూతి తెలియజేసేనా బొంపెలి దేవేందర్ రావు మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసేనారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా శ్రీనివాస్, ఉపసర్పంచ్ బానోతు హము, వార్డు మెంబర్లు నరసిమ్మ ఎస్టి సెల్ అధ్యుడు భూక్యా సోమ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్యా పంతులు లాలు ఈర్య తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సావిత్రి బాయి ఫూలే జయంతి.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ జనవరి 3**

సావిత్రి బాయి ఫూలే జయంతి ని హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ రోజును ' మహిళా ఉపాధ్యాయ దినోత్సవం' గా ప్రకటించడం పట్ల న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిష్ ప్రాసిక్యూటర్లు ఝాన్సీ, గాయత్రి, ఏజీపీ గుర్రం శ్రీనివాస్ గౌడ్, పలువురు న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

సనత్ నగర్ జెట్ కాలనీ లోని బాప్టిస్ట్ చర్చ్ లో జరిగిన డాక్టర్ ఆర్.ఎ.పాల్ , సుధా పాల్ కుమార్తె డాక్టర్ నిహారిక , డాక్టర్ ఫిలిప్స్ ల వివాహవేడుకలొ కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, పాదం సూర్య ,పులగం సుబ్బు, యాళ్ల శిరీష తదితరులు పాల్గొన్నారు.





# బి ఆర్ ఎస్ వి నాయకుడు యశ్వంత్ మాతృమూర్తి దశదినకర్మలో పాల్గొన్న బి ఆర్ ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

శేర్లింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు యశ్వంత్ అమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు హాజరు అయి నివాళులు అర్పించారు.



# మహిళ విద్యాభివృద్ధికి జీవితాన్ని అంకితం చేసిన వీరవనిత సావిత్రిబాయి పూలే...

## బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

బహుజన స్త్రీ జనోద్ధరణకు, దళిత మహిళా విద్యాభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసి జీవితాంతం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జీవితం నేటి ఆధునిక మహిళలకు సైతం అనుసరణీయమని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన మహిళలందరికీ జాతీయ మహిళా దినోత్సవ శభాకాంక్షలు తెలియజేశారు. నాటి పురుషాధిక్య సమాజాన్ని, కులధోరణులను ఎదిరించి ఉపాధ్యాయురాలిగా పీడిత తాడిత మహిళల విద్యా వికాసం కోసం తన సేవలు అందించిన సావిత్రిబాయి పూలే సేవలు నిరంతరం అనుసరణీయమని రమేష్ పేర్కొన్నారు.




# కోట్ల మందికి విద్య జ్ఞానాన్ని అందించిన సావిత్రిబాయి పూలే జయంతిని టీచర్ డే గా నిర్వహించడం సంతోషదాయకం

## - ప్రధానోపాధ్యాయురాలు సాధన

**తెలుగు వెలుగు నాగల్ గిద్ద ప్రతినిధి జనవరి 03**

నాగలి గిద్ద మండలంలోని సక్రునాయక తండాలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సాధన మరియు అంగన్వాడీ టీచర్ కవిత గారి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగిందని మరియు అదేవిధంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించడం శుభ పరిణామంన్నారు స్త్రీల విద్యా అభివృద్ధికి కృషి చేసిన తొలితర మహిళ ఉద్యమకారాణిగా సమాజం గుర్తించిందని మరియు ఆమె జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం మనందరికీ గర్వకారణం అని అన్నారు సావిత్రిబాయి జీవిత చరిత్రను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని మరియు దేశాభివృద్ధికి ప్రయోజకురాలుగా కావాలని విద్యార్థులకు హితువు పలికారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వం పాఠశాల ఉపాధ్యాయురాలు విజయ లక్ష్మి మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు





# దామర్ గిద్ధ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సావిత్రీబాయి ఫూలే జయంతి వేడుకలు

## మహిళ ఉపాధ్యాయులకు శాలువాతో ఘనంగా సన్మానం చేసిన ప్రధానోపాధ్యాయులు గణపతి చౌహాన్

**తెలుగు వెలుగు నాగల్ గిద్ద ప్రతినిధి జనవరి 03**

నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ధ మండల పరిధిలోని శేరి దామర్ గిద్ధ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణపతి చవాన్ గారి ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గణపతి చవాన్ మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణిగా సమాజం గుర్తించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమె జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం మనందరికీ గర్వారణం అన్నారు. సావిత్రీబాయి పూలే జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించినారు. మీరు కూడా ఇదే స్ఫూర్తిగా తీసుకొని మంచిగా చదివి దేశ అభివృద్ధికి ప్రయోజకులు కావాలని విద్యార్థులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉపాధ్యాయులకు వెంకటలక్ష్మి,శశికళ,శ్వేత,వారికీ శాలువాతో ఘనంగా సన్మానం చేసినారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శశికళ, లక్ష్మణ్,వెంకటలక్ష్మి,నరసయ్య, రాజకుమార్,శ్వేత విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




# ఇందిరమ్మ ఇండ్ల సర్వేని పర్యవేక్షించిన

## ఎంపీడీవో సత్తయ్య

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి జనవరి 03**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని తుర్కవడగామ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను శుక్రవారం రోజున కంగ్టి మండల ఎంపీడీవో సత్తయ్య పర్యవేక్షించడం జరిగింది. ఇప్పటివరకు గ్రామంలో 622 ఇండ్లకు గాను 542 ఇండ్లు సర్వే పూర్తి చేయడం జరిగిందని మిగిలిన వాటిని వెంటనే పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించడం జరిగిందని ఎంపీడీవో సత్తయ్య అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగన్న మొగులన్న పంచాయతీ కార్యదర్శి దేవయ్య తదితరులు పాల్గొన్నారు



# యూట్యూబ్ ని షేక్ చేస్తున్న 'సంక్రాంతికి వస్తున్నాం' సాంగ్స్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

విక్టరీ వెంకటేష్, బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి, ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సక్సెస్ ఫుల్ కొలాబరేషన్ లో హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం' ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. విడుదలైన మూడు పాటలు సెన్సేషన్ క్రియేట్ చేశాయి. భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేసిన గోదారి గట్టు, మీను, బ్లాక్ బస్టర్ పొంగల్ ట్రాక్స్ యూట్యూబ్, అన్ని మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్ లో మోత మొగిస్తున్నాయి. బ్లాక్‌బస్టర్‌పొంగల్ సాంగ్ ప్రస్తుతం 3వ స్థానంలో ఉంటూ పండగ వైబ్ ని రెట్టింపు చేసింది. మీను సాంగ్ 6వ స్థానంలో ఆడియన్స్ అలరిస్తోంది. విడుదలైనప్పటి నుంచి టాప్ ట్రెండింగ్ లో వున్న గోదారిగట్టు సాంగ్10వ స్థానంలో అదరగొడుతోంది. ఈ మూడు పాటలకు 85 మిలియన్ల వ్యూస్ దాటాయి, ఈ రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్ పాటలకున్న పాపులారిటీని తెలియజేస్తున్నాయి. సాంగ్స్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్స్ లో ఫ్యాన్స్ డ్యాన్స్ కవర్‌లు, రీల్స్ లో కూడా టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. ఈ మూడు పాటలు 100 మిలియన్ వ్యూస్ కి చేరువయ్యాయి. సెన్సేషనల్ హిట్ గా నిలిచిన 'సంక్రాంతికి వస్తున్నాం' ఆల్బమ్ ఈ సీజన్‌లో మోస్ట్ సెలబ్రేటెడ్ ఆల్బమ్ గా అదరగొట్టింది. ఈ మూవీలో వెంకటేష్ ఎక్స్ కాప్ గా, ఐశ్వర్య రాజేష్ అతని భార్యగా, మీనాక్షి చౌదరి ఎక్స్ లవర్ గా కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని సమీర్ రెడ్డి నిర్వహిస్తుండగా, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్, తమ్మిరాజు ఎడిటర్. చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు.

సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.

తారాగణం: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, సాయి కుమార్, నరేష్, %ఋ% గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్ మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి

**సాంకేతిక సిబ్బంది:**

రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి,సమర్పణ: దిల్ రాజు బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్,నిర్మాత: శిరీష్,సంగీతం: భీమ్స్ సిసిరోలియో,డీవోపీ: సమీర్ రెడ్డి,ప్రొడక్షన్ డిజైనర్: %ూా ూ% ప్రకాష్,ఎడిటర్: తమ్మిరాజు,కో రైటర్స్: ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ,యాక్షన్ డైరెక్టర్: రియల్ సతీష్,%ఎఖీశ%: నరేంద్ర లోగిసా,డిజిటల్: హాష్‌ట్యాగ్ మీడియా



# ఖో ఖో వరల్డ్ కప్ ఇంటర్నేషనల్ టెక్నికల్ అఫిషియల్ గా టీఎస్ యుటిఎఫ్ జిల్లా స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్ అనంతుల రవీందర్ ఎంపిక.

**తెలుగు వెలుగు ప్రతినిధి**



దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహించే ఖో ఖో వరల్డ్ కప్ ఇంటర్నేషనల్ టెక్నికల్ అఫీషియల్ గా జిల్లాకు చెందిన టీఎస్ యుటిఎఫ్ స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్ అనంతుల రవీందర్ ఎంపికయ్యారు. ఈనెల 13 నుండి 19 వరకు న్యూఢిల్లీలో నిర్వహించే వరల్డ్ కప్ ఖో ఖో పోటీలలో రవీందర్ రిసరిగా, అంపర్ గా, స్కోరర్ గా వ్యవహరించ నున్నారనీ ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలిపింది. కాగా రవీందర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సారంగాపూర్ లో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. రవీందర్ ఇంటర్నేషనల్ టెక్నికల్ అఫీషియల్ గా ఎన్నిక పట్ల టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు తిరుకోవేల శ్యామ్ సుందర్, అంబటి భుమేశ్వర్, జిల్లా కమిటీ హర్షం వ్యక్తపరిచింది.

# పూలే సావిత్రిబాయి జన్మ దినమును మహిళ ఉపాధ్యయురాల దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం హార్షదాయకం

**తెలుగు వెలుగు జనవరి 3**



మండలం అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ ఉపాధ్యక్షులు బండారి బాలకృష్ణ మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి అయిన సావిత్రిబాయిపూలే జన్మ దినమును మహిళా ఉపాధ్యాయురాల దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం హర్షదాయకమని అన్నారు. చదువు ద్వారానే సమాజంలో సమూలమైనటువంటి మార్పువస్తుందని అంద విశ్వాసాలను, అసమానతలను, రూపుమాపేశక్తి విద్య కుందని బలంగా నమ్మి సమాజంలో విద్యకు నోచుకోని బడుగు బలహీన వర్గాల మరి ముఖ్యంగా స్త్రీ జాతికి ఉచితంగా విద్యను అందించి భారతదేశంలోనే అప్పటి మడి ఆచారాలు ఆకాలంలోనే ఉన్నప్పటికీ వాటిని త్యజించి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే గారి ప్రోత్సాహంతో స్త్రీలకు విద్యనందించుటకై అగ్రకుల అహంకారులు ఎన్నో అవమానాలు చేసిన, పెండతో నీళ్లు చల్లిన మొక్కవోనీ ధైర్యంతో స్త్రీల విద్య కై అహర్నిశలు శ్రమించిన మీ స్ఫూర్తి, ఖ్యాతి, బావి తరాలకు ఆదర్శవంతంగా ఉంటుందని విద్యనందించిన ఆ మహనీయురాలికి తెలంగాణ ప్రభుత్వం గుర్తించి ఆమె జన్మదినం అయిన జనవరి మూడవ తేదీని మహిళ ఉపాధ్యాయురాలుల దినోత్సవంగా ప్రకటించడం హర్షదాయకమని మహనీయులను గుర్తించి న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి పాలక పక్షానికి అభినందలు తెలియచేస్తున్నాము అని అన్నారు

# భవిత లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో ఈరోజు సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలని అలాగే మహిళలకు విద్యను అందించడంలో ఆమె చేసిన కృషి ఎనలేనిదని గుర్తు చేశారు విద్య వల్లే వ్యక్తి జీవితం మహోన్నత జీవితం గా మారుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమాన్ని అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం నుండి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించడం గర్వకారణం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భవిత కళాశాల డైరెక్టర్ మధుకర్ రెడ్డి రాజు అధ్యాపకులు మల్లేశం మహేష్ నిలోపత్తి రెడ్డి సుజాత సంతోషి మంజుల కే విజయలక్ష్మి లలిత ఎస్ విజయలక్ష్మి పావని నిఖిత షాజియా సుల్తానా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు




# మన్మర్రి పాఠశాలలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం.

**తెలుగు వెలుగు జనవరి 3**

ఆధునిక భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయిని క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఈరోజు షాబాద్ మండలంలోని ప్రాథమిక పాఠశాల,మరియు ఉన్నత పాఠశాల మన్మర్రిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు,మరియు సామాజిక కార్యకర్త మర్పల్లి అశోక్ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయినిలను శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చదువులో చురుకుగా గల విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారి నినదించిన మహిళ సావిత్రిబాయి పూలే అని,ఆధునిక విద్య ద్వారానే స్త్రీ అభివృద్ధి సాధ్యమని నమ్మిన స్త్రీ విద్యా ప్రధాయిని,నాటి మణువాదాన్ని వ్యతిరేకించి స్త్రీలకు విద్యనందించిన తొలి విప్లవ కారినిఅని, ఆధునిక భారతదేశంలో మహిళ విద్యకు తొలి అడుగులు వేసిన ఆదర్శమూర్తి సావిత్ర బాయి పూలే అని, ఆకటితో ఆలమట్టించే పేదవారిని హక్కున చేర్చుకొని అన్నం పెట్టిన ఆదర్శ దంపతులు సావిత్రిబాయి పూలే మరియు జ్యోతిరావు పూలే అని,ఆనాడు ప్లేగు వ్యాధి సోకిన ఎంతోమంది రోగగ్రస్తులను చేరదీసి వారికి పరి చర్యలు చేసి చివరికి ప్లేగు వ్యాధితో మరణించిన చిరస్మరణీయురాలు జ్యోతి క్రాంతి సావిత్రిబాయి పూలే అని వారి సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు చంద్రయ్య,దశరథ్ రెడ్డి,అంబర్సింగ్,సుదర్శన్,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.






# సావిత్రిబాయి పూలేను నేటి సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలి...

## అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే...

## కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

సావిత్రిబాయి పూలే జీవితాన్ని నేటి సమాజం ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి పథంలో పయనించాలని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి గారు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం నాడు తన కార్యాలయంలో శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోని మొదటి మహిళ ఉపాధ్యాయుల్లో సావిత్రిబాయి పూలే ఒకరని, ఆమె గొప్ప సంఘ సంస్కర్త కవి అని అన్నారు. ఆమె భారత దేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలిగా పరిగణించబడుతుందని గుర్తు చేశారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కులమతాబేధాలు లేకుండా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని ఆధునిక విద్య ద్వారా స్త్రీ విముక్తికి సాధ్యపడుతున్నదని సావిత్రిబాయి పూలే తన జీవితాంతం ప్రజల కోసమే బ్రతికారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు, మేకల మైకల్, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, రేష్మ, బాబురావు, నసీరుద్దీన్, కిరణ్ నాయుడు, గిరి నాయుడు, రాజేందర్, శ్రీధర్ చారి, పిడికిటి గోపాల్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



# రెజింతల్ శ్రీ సిద్ధివినాయక దేవాలయ వార్షికోత్సవాలలో పాల్గొన్న

## ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 03**

జహీరాబాద్ నియోజకవర్గంలో ప్రసిద్ధి చెందిన రేజింతల్ శ్రీ సిద్ది వినాయక స్వామి వారి దేవాలయ వార్షికోత్సవాలలో పాల్గొన్నా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే గారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది మరియు ఎమ్మెల్యే గారికి దేవాలయ చైర్మన్ శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు దేవాలయ కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు





# జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మరియు అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

## - బంజారా సేవాలాల్ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కర్ర రమేష్ చౌహాన్

**తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 03**

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మరియు అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ గారిని కలెక్టర్ కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బంజారా సేవాలాల్ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కర్ర రమేష్ చౌహాన్ వారితోపాటు సంఘం నాయకులు జైపాల్ నాయక్ నర్సింగ్ నాయక్ ఉన్నారు





# సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన

## జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భముగా కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ వద్ద కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని సావిత్రిబాయి పూలే పఠమునకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బాలికలకు విద్యను అందించడంలో మరియు సమాజంలో బహిష్కరణకు గురి అయిన భాగాలకు దళిత బహుజన శ్రీ విద్యను అందించడంలో ముందున్నారని, భారతదేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలని మరియు ఆమె భర్త జ్యోతిరావు పూలేతో కలిసి బాలికలకు పాఠశాలలు ప్రారంభించారని సావిత్రిబాయి పూలేని స్మరించుకుంటూ జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా పేర్కొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ ,కలిగినిడి ప్రసాద్, అడబాల షణ్ముఖ , పోలేబోయిన శ్రీనివాస్, పసుపులేటి ప్రసాద్ , పాదం సూర్య అంజి ,వెంకట్ , ఆత్మూరి మోహన్, గంట నవీన్,బలిగేపల్లి శంకర్రావు ,సయ్యద్ చాంద్ భాష ,రాజు ,మారుతి , పులగం సుబ్బు,శేఖర్ బాబు, వీర మహిళలు యాళ్ల శిరీష ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా సావిత్రిబాయి పూలే 194వ జయంతి

**కొడిమ్యాల:జనవరి03(తెలుగు వెలుగు).**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారంరోజున సంఘసంస్కర్త,భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హెచ్ ఎం విజయెంద్ర, ఉపాధ్యాయినులు ప్రణీత,రమాదేవి,విమల, మోహన,పద్మ ,విజయలక్ష్మి, అఫ్రోజ్ లను శాలువాతో ఘనంగా సత్కరించారు,అంతకు ముందు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ బాలిక విద్య అభివృద్ధి కొరకు ఎనలేని కృషిచేసిన మహోన్నతురాలు సావిత్రిబాయి పూలే అని ఆమె సేవలను కొనియాడారు. సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని, బాలికల కొరకు పాఠశాలలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని చెప్పారు. జ్యోతిరావు పూలే సతీమణి అయిన సావిత్రిబాయి పూలే 1873 నుండి 'సత్య శోధన' సంస్థ ద్వారా ఎన్నో సామాజిక సేవలు చేశారని తెలిపారు. చివరికి ఆమె 1897 సంవత్సరంలో పూణేలో ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవ చేస్తూ ఆమె కూడా ప్లేగు వ్యాధితో మరణించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆచి విజయేంద్ర,ఉపాధ్యాయులు ప్రణీత పద్మ మోహన విమల విజయలక్ష్మి రమాదేవి అఫ్రోచ్ అఫ్రోజ్,పీడీ బూట్ల రాజామల్లయ్య, ఉపాధ్యాయులు హమీదుల్లా ఖాన్,మన్మథ రెడ్డి,నరేందర్ రెడ్డి,తిరుపతిరెడ్డి,అంజయ్య, సంపత్ కుమార్,క్రాంతి కుమార్, రాజేంద్రప్రసాద్,కళ్యాణ్,లక్ష్మీ రాజం,రయీజ్,మోహన్ తదితరులతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆడబిడ్డలకు అక్షరాన్ని పరిచయం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే...

## జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనాపూర్ బక్కప్ప

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

మండలంలోని కోనాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆమె జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం జరిగింది,ఈ సందర్భంగా కోనాపూర్ బక్కప్ప,చిరంజి దశరథ్,మాట్లాడుతూ మహిళల సమానత్వం కోసం వారి అభ్యున్నతి కోసం,ఉద్యమం చేసిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే,శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయులకు సన్మానించారు,భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే,మహిళలకు విద్యను సులభతరం చేసేందుకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు, ఆమె కవిత ద్వారా అణగారిన వర్గాలకు విద్యాభ్యాసం గొప్పతనాన్ని వివరిస్తూ ప్రోత్సహించిందన్నారు,మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ప్రస్థానం ప్రారంభించిన ఆ మహనీయురాలు తర్వాత కాలంలో అనేక పాఠశాలలను ప్రారంభించి మహిళా విద్యను ప్రోత్సహించిందని తెలియజేశారు,ఆమె సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆమె జయంతి అయిన జనవరి 3 వ తేదీని ప్రతి ఏట మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందని స్పష్టం చేశారు... ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్,విట్ఠల్,అటుగారి మణయ్య,నర్సింలు, మొగులయ్య, కన్నసాయి,మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు...





# సావిత్రిబాయి పూలే జీవితం మహిళలందరికి ఆదర్శం.

## - మండల విద్యాధికారి సుజాత

**తెలుగు వెలుగు ప్రతినిధి టేక్మాల్ మండల్ డిసెంబర్ 03**

టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ,మండల విద్యాధికారి సుజాత మాట్లాడుతూ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త కవి రచయిత్రి మహిళా సమాజం కోసం అహర్నిశలు కృషి చేసినటువంటి మాతృమూర్తి సావిత్రిబాయి పూలే చిన్నతనం నుండి ఎన్నో అవమానాలు తలవంపులు ఎదుర్కొనీ మహిళలు మగవారితో సమానంగా చదువు నేర్చుకోవాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగారు ఈరోజు మహిళలందరం విద్యా,వైద్యం రాజకీయ రంగంలో ఉన్నామంటే దానికి కారణం సావిత్రిబాయి పూలే అని వారు కొనియాడారు.విద్యార్థులు ఆటలు ,నాటకాలతో అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం సావిత్రి బాయి పూలే పుట్టినరోజు సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు శాలువ పూల దండతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోటంగారి యాదమ్మ, ఇంచార్జ్ హెచ్ఎం స్వప్న , గ్రామ పెద్దలు అంజయ్య ,రవి శంకర్, ఉపాధ్యాయులు కృష్ణ,అశోక్,దశరథ్,లత, విద్యార్థులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నాయకుడు బాలకృష్ణ (చంటి)కి నివాళులు అర్పించిన

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

## బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కార్యకర్తలు నాయకులు

**వనపర్తి ప్రతినిధి జనవరి 3 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి ఒకటవ వార్డు బి.ఆర్.ఎస్ నాయకులు బోయిని.బాలకృష్ణ (చంటి)ఇటీవలి ప్రమాదానికి గురై మరణించారు.ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో పార్థివదేహాన్నికి పూలమాలలు సమర్పించిన ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల.శారద అశోక్, కె.లక్ష్మినారాయణ,బండారు.కృష్ణ,నందిమల్ల. రమేష్, ఎం.డి.గౌస్,బాలు నాయుడు, ధ్యానియాల్,గోకం.శివ,చిట్యాల.రాము,తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# నర్సాపూర్ అడవి ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం నలుగురు మృతి

**రెండు ఆటోలను అతివేగంగా ఢీ కొట్టిన కారు**

**సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం మేడాలమ్మ దేవాలయం సంపంలో ఘటన**

**నర్సాపూర్ జనవరి 3 తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**



నర్సాపూర్ హైదరాబాద్ హైవే రోడ్ లో సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం మేడాలమ్మ తల్లి దేవాలయం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందగా మరి కొంతమంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి రోడ్డు ప్రమాదం జరిగిందని సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలతో పాటు గాయపడిన ప్రయాణికులను నరసాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు ఆటోలో ప్రయాణిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారు దూది ఐశ్వర్య 20 సంవత్సరాలు కొంపల్లి లో గల ఇగ్నైట్ ఐఏఎస్ అకాడమీ డిగ్రీ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతుంది గ్రామం రుస్తుంపేట నర్సాపూర్ మండలం పాపగారి మనీషా 24 సంవత్సరాలు నర్సాపూర్ పంచాయతీ రాజ్ శాఖలో ఏఈ గా విధులు నిర్వహిస్తున్నారు గ్రామం సంజయ్ గాంధీ నగర్ ఐడిఏ జీడిమెట్ల హైదరాబాద్ కాగా మరో మహిళ కౌడిపల్లికి చెందిన అనసూయ 60 సంవత్సరాలు మాలోత్ ప్రవీణ్ 30 సంవత్సరాలు ఎల్లారెడ్డి గూడ తండా నర్సాపూర్ మండలం గా గుర్తించారు గాయపడ్డ ప్రయాణికులు నరసాపూర్ పట్టణానికి చెందిన వడ్డే రాజు గూని ప్రవీణ్ నవీన్ కు తీవ్ర గాయాలు అయ్యాయి ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు





# హాస్టల్ వ్యవహారంపై ముమ్మర దర్యాప్తు

## వేలిముద్రలు సేకరించిన పోలీసులు

## ఆందోళనలతో విద్యార్థినుల తల్లిదండ్రులు

**మేడ్చల్,జనవరి3 తెలుగు వెలుగు:**

మేడ్చల్ జిల్లా కండ్లకోయ సీఎంఆర్ కళాశాలలో వసతిగృహ స్నానాల గదిలో వీడియోలు చిత్రీకరించారంటూ విద్యార్థినులు చేసిన ఆరోపణలపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. కాగా హాస్టల్ బాత్‌రూమ్‌లో సీసీ కెమెరాల ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. విద్యార్తినుల తల్లిదండ్రులు ఇక్కడకు చేరుకోవడంతో ఆందోళన తీవ్రం అయ్యింది. తమ పిల్లల భవిష్యత్ ఏం కానుందో అన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. హాస్టల్ వార్డెన్ సహా ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. 12 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని పరిశీలిస్తున్నారు. అదుపులోకి తీసుకున్న వారి వేలిముద్రలను దర్యాప్తు బృందం సేకరించింది. మరోవైపు కళాశాలకు యాజమాన్యం మూడు రోజులపాటు సెలవులు ప్రకటించింది. వసతిగృహ స్నానాల గది వెంటిలేటర్ నుంచి తమను వీడియో తీశారంటూ మేడ్చల్ జిల్లా కండ్లకోయ సీఎంఆర్ కళాశాల ఐటీ క్యాంపస్ విద్యార్థినులు బుధవారం ఆందోళనకు దిగగా ఎన్ఎస్‌యూఐ, ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాలు, బీజేవైఎం నేతలు మద్దతు పలకడంతో పరిస్థితి మరింత వేడెక్కింది. రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసింది. యాజమాన్యానికి నోటీసు జారీ చేసింది. కమిషన్ కార్యదర్శి పద్మజా రమణ వసతిగృహానికి వచ్చి విద్యార్థుల నుంచి సమాచారం సేకరించారు. గర్ల్స్ హాస్టల్‌లో అమ్మాయిల ప్రైవేట్ వీడియోలు ఆగంతకులు తీశారని ఫిర్యాదు వచ్చాయి. ఇప్పటికే హాస్టల్ వార్డెన్‌తో సహా ఏడుగురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు పలు ఫింగర్ ప్రింట్‌లను కూడా పోలీసులు సేకరించారు. ఫింగర్ ప్రింట్స్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. ఆడపిల్లల వీడియోలు బయటకి పోతాయేమోనని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫోరెన్సిక్ నుంచి వచ్చే రిపోర్ట్‌పైనే ఈ కేసు ఆధారపడి ఉంది. తాము స్నానం చేస్తుండగా వీడియోలు తీశారని.. బాత్ రూమ్‌లల్లో కెమెరాలు పెట్టారంటూ విద్యార్థినిలు ఆందోళన బాట పట్టారు. గత రెండు రోజులుగా విద్యార్థినిలు నిరసనకు దిగారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి.. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరోవైపు విద్యార్థినిల ఆందోళనకు ఎన్ఎస్‌యూఐ నాయకులు మద్దతు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే తల్లిదండ్రులు కూడా సీఎంఆర్ కాలేజ్ ప్రాంగణానికి చేరుకున్నారు. తమకు న్యాయం చేయాలంటూ విద్యార్థినులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. మరోవైపు మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస రెడ్డి అక్కడకు చేరుకుని విద్యార్థినిలతో మాట్లాడారు. ఆందోళనను విరమించాలని కోరారు. అయితే తమకు న్యాయం జరిగే వరకు ఆందోళనను విరమించేది లేదని విద్యార్థినులు స్పష్టం చేశారు. నిందితులను పట్టుకోవాలని డిమాండ్ చేశారు.

# కుంభమేళాకు ప్రత్యేక వెబ్‌పేజీ

**న్యూఢిల్లీ, జనవరి 3 తెలుగు వెలుగు:**

జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాకు ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. కుంభమేళా నేపథ్యంలో ప్రత్యేక వెబ్‌పేజీని రూపొందించినట్లు తెలిపింది.



# మరింత ఆలస్యంగా మంత్రివర్గ విస్తరణ

**హైదరాబాద్, జనవరి 3 తెలుగు వెలుగు:**

రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణ ఆరడుగులు ముందుకు, మూడు అడుగులు వెనక్కి అన్న చందంగా మారింది. ప్రజా పాలన పేరుతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరం పూర్తయినా మంత్రి వర్గ విస్తరణ చేపట్టడం లేదు. కీలకమైన శాఖలు సీఎం రేవంత్ రెడ్డి వద్దే ఉండటంతో పాలన పడకేసింది. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో గురుకులాల పరిస్థితి దారుణంగా మారింది. సరైన పర్యవేక్షణ, పాలన వైఫల్యంతో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నారు.కాగా, గత కొన్ని నెలలుగా విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలు కొనసాగుతున్నాయి. అయితే విస్తరణ మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. డిసెంబరు ఆఖరులోగా జరిగే అవకాశం ఉందంటూ మంత్రులు సైతం ప్రకటనలు చేయడం.. అధిష్ఠానంతో చర్చలు.. విస్తరణ ఉంటుందని అంతా భావించినా, తాజా పరిణామాలను బట్టి అలాంటి పరిస్థితులు కనిపించడం లేదు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉండటం, ఈ నెల మూడో వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం విదేశీ పర్యటనకు వెళ్లటం, ఆ తర్వాత ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జనవరిలో మంత్రివర్గ విస్తరణకు అవకాశాలు తక్కువేనని కాంగ్రెస్ ముఖ్యనేతలు అభిప్రాయపడుతున్నారు. దీంతో పార్టీ కోసం పని చేసిన ఆశావహులు తీవ్ర నిరాశలో కూరుకుపోతున్నారు. ప్రతి పనికి ఢిల్లీ అధిష్ఠానంపై ఆధారపడటంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో పాలన పడకేయడంతో ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తుంటే సమాధానం చెప్పలేకపోతున్నామని కాంగ్రెస్ నాయకులు వాపోతున్నారు.



# ప్రజాభవన్‌లో డీఎస్సీ అభ్యర్థుల ఆందోళన

**హైదరాబాద్, జనవరి 3 తెలుగు వెలుగు:**

ప్రజా భవన్‌లో 2008 డీఎస్సీ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. తమకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ నియామక పత్రాలు ఎప్పుడు ఇస్తారని నిలదీశారు. ఈ సందర్భంగా డీఎస్సీ అభ్యర్థులు మాట్లాడుతూ.. 2008 డీఎస్సీ అభ్యర్థుల కోసం జీవో నెంబర్ 9 తెచ్చి క్యాబినెట్ అప్రూవల్ చేసి కూడా సంవత్సరం గడిచింది.. అయినా తమకు ఉద్యోగాలు ఇవ్వలేదు అని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రెండోసారి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి కూడా 100 రోజులు కావొస్తుంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఒరిజినల్స్ తీసుకోని 4 నెలలు అవుతుంది.. ఒరిజినల్స్ సర్టిఫికెట్స్ లేనందున బయట ఉద్యోగాలు కూడా చేసుకోలేకపోతున్నామని, ఇంట్లో వాళ్లపై ఆధారపడలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని డీఎస్సీ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు.




# పాతబస్తీలో మెట్రో పనులు షురూ

## 7న బాధితులకు పరిహారం పంపిణీ

**హైదరాబాద్, జనవరి 3 తెలుగు వెలుగు:**

పాతబస్తీలో మెట్రో నిర్మాణానికి అవసరమైన క్షేత్రస్థాయి పనులను హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్), రెవెన్యూ అధికారులు వేగంగా పూర్తి చేస్తున్నారు. ప్రధానంగా మెట్రో ఏర్పాటు కోసం ఆస్తులు కోల్పోతున్న బాధితులకు పరిహారం అందించే కార్యక్రమాన్ని చివరి దశకు తీసుకొచ్చారు. సమ్మతి లేఖలు ఇచ్చిన వారికి ఈ నెల 7న హైదరాబాద్ కలెక్టరేట్‌లో పరిహారం చెక్కులు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండో దశ విస్తరణలో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల పనులను రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా పరిగణిస్తోంది. రూ.2,741 కోట్లతో ఈ కారిడార్‌ను పూర్తి చేసేందుకు సిద్ధమైంది. దారుల్‌షిఫా, ఆలిజాకోట్ల, హరిబౌలి, మీర్ మోమిన్‌దైరా, లాల్‌దర్వాజా మోడ్, ఆలియాబాద్ జెండా, ఫలక్‌నుమా మీదుగా చేపడుతున్న నిర్మాణంలో 1,100 ఆస్తులు కోల్పోతున్నట్లు హెచ్ఏఎంఎల్ అధికారులు గతంలోనే ప్రకటించారు. వీటికి సంబంధించి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి దశలవారీగా నోటిఫికేషన్ జారీ చేశారు. ఆస్తులు కోల్పోతున్న వారికి గజానికి రూ.81 వేలు ఇస్తున్నట్లు ఇటీవల హెచ్ఏఎంఎల్, రెవెన్యూ అధికారులు ప్రకటించారు. దీనికి అంగీకరించే వారు రసూల్‌పురాలోని మెట్రో భవన్‌కు వచ్చి డాక్యుమెంటేషన్‌ను పూర్తి చేసుకోవాలని సూచించారు. దీంతో పాత బస్తీలోని ఆయా ప్రాంతాలకు చెందిన బాధితులు పది రోజులుగా మెట్రో భవన్‌కు తరలివెళ్తూ ఆ ప్రక్రియను పూర్తి చేసుకుంటున్నారు. ఇప్పటివరకు 189 ఆస్తులకు సంబంధించి యజమానులు సమ్మతి లేఖలు ఇచ్చినట్లు ఓ అధికారి తెలిపారు. మరో నాలుగు రోజుల్లో 300 మంది వచ్చే అవకాశం ఉందని చెప్పారు. హైదరాబాద్ కలెక్టరేట్‌లో మంత్రులు, ఎంపీ చేతుల మీదుగా బాధితులకు చెక్కులు పంపిణీ చేసిన మరుసటి రోజు నుంచే పాత బస్తీలో కూల్చివేతలు ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు హెచ్ ఏఎంఎల్ అధికారులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తొలి విడతలో 50 మందికి కలెక్టరేట్‌లో చెక్కులు పంపిణీ చేసి, మిగతా వారికి మెట్రోభవన్‌కు పిలిచి అందజేయనున్నారు. చెక్కులు తీసుకున్నవారి ఆస్తులను వరుసగా తొలగించనున్నారు.



# ఎన్‌కౌంటర్లలో ముగ్గురు మావోయిస్టులు మృతి

**ఛత్తీస్‌గఢ్, జనవరి 3 తెలుగు వెలుగు:**

ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. గరియాబాద్ జిల్లా ఇందగావ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సొర్నామల్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోలు హతమయ్యారు. అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో స్థానిక పోలీసులు, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ జవాన్లు సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఒడిశాలోని నవరంగపూర్‌కు చెందిన సైనికులు కూడా ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు నక్సలైట్లు హతమైనట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు తెలిపారు.





# ఫసల్‌బీమాపై అవగాహన కల్పించాలి

## పథకం పొడించిన నేపథ్యంలో రైతుల్లో చర్చ చేయాలి

**న్యూఢిల్లీ,జనవరి3 తెలుగు వెలుగు:**

2026 వరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పొడిగింపునకు కేంద్రం ఆమోదించింది. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని కొనసాగించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన నేపథ్యంలో ఈ విషయంలో రైతులకు అవగాహన కల్పించాలి. అలసు ఎంతమంది రైతులు ఇందులో చేరారో, దాని ప్రయోజనం సమకూరుతుందా లేదా అన్నది కూడా ఆలోచన చేయాలి. దేశంలో పంటల బీమా అన్నది ఓ వృధా ప్రయాసగా మారింది. అలా కాకుండా పక్కగా అమలు జరగాలి. రైతులకు పంటల బీమాపై అవగాహన ఉండాలి. మొత్తం 69,515.71 కోట్ల బడ్జెట్‌తో 2025-26 వరకు పొడిగిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. కొత్త సంవత్సరం మన దేశ ప్రజల జీవితాల్లో ఆనందం, శ్రేయస్సును తీసుకురావడంతోపాటు అభివృద్ధి చెందిన భారతదేశంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పాన్ని మనం నెరవేర్చగలుగుతామని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనతో పాటు బియ్యం ఎగుమతి విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. అభివృద్ధి చెందిన భారతదేశం సాధించడానికి 2024 సంవత్సరం ప్రాతిపదికగా మారిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచి వారిని స్వావలంబన చేసే దిశగా విశేష కృషి జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో 2024వ సంవత్సరం అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్య సాధనకు పునాదిగా మారిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి చౌహాన్ అన్నారు. గత పదేళ్లలో వ్యవసాయ రంగంలో అపూర్వమైన విజయాలు సాధించామన్నారు. వ్యవసాయం, రైతులకు సంబంధించిన అనేక ముఖ్యమైన బహుమతులను ప్రధాని ప్రతి మంత్రివర్గానికి అందించారన్నారు. రైతులకు సేవ చేయడమే మోదీ ప్రభుత్వానికి దేవుడి పూజతో సమానమన్నారు. 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన' విడుదలతో ప్రధానమంత్రి తన మూడవ దఫాను ప్రారంభించి 9.26 కోట్ల మంది రైతులకు నేరుగా రూ.20 వేల కోట్లు పంపారని తెలిపారు. అంతేకాకుండా, 109 వాతావరణ అనుకూల రకాల పంటలను రైతులకు అంకితం చేశారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కోసం 14 ఖరీఫ్ పంటలపై కనీస మద్దతు ధరను పెంచడానికి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. బియ్యంపై కనీస ఎగుమతి ధరను తొలగించామని, బాస్మతియేతర వైట్ రైస్ వ్యాపారంపై భారత్-ఇండోనేషియా మధ్య ఎంఓయూ కుదిరింది. భారతదేశం ఒక మిలియన్ మెట్రిక్ టన్నుల బాస్మతియేతర తెల్ల బియ్యాన్ని ఎగుమతి చేయనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.



రూ. 69,515.71 కోట్ల వ్యయంతో 2025-26 వరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని కొనసాగించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024లో 4 కోట్ల మందికి పైగా రైతులు లబ్ధి పొందారు, ఈ పథకాన్ని 2026 వరకు పొడిగించినట్లు శివరాజ్ సింగ్ వెల్లడించారు. ఈ నిర్ణయం 2025-26 నాటికి దేశవ్యాప్తంగా రైతులకు ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలను నష్టపరిచేందుకు సహాయపడుతుంది. ఇంకా, పథకం అమలులో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించడం వల్ల పారదర్శకతగా పరిష్కారం దొరుకుతుందన్నారు. అలాగే, రూ. 824.77 కోట్ల కార్పస్‌తో ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫండ్ (ఈఎం÷) ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు మంత్రి తెలిపారు. ఈ ఫండ్ జఇ÷ూ-÷ఇఅఊ, చిఎఔఆ÷ూ వంటి సాంకేతిక కార్యక్రమాలకు అలాగే పథకం కింద పరిశోధన, వ్యవసాయాభివృద్ధి అధ్యయనాలకు ఆర్థిక సహాయం చేయడానికి ఉపయోగించడం జరుగుతుందన్నారు. సాంకేతికత ఆధారిత దిగుబడి అంచనాలకు కనీసం 30 శాతం వెయిటేజీతో దిగుబడి అంచనా కోసం రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తుంది. ప్రస్తుతం తొమ్మిది ప్రధాన రాష్ట్రాలు దీనిని అమలు చేస్తున్నాయి. వాటిలో ఆంధ్రప్రదేశ్, అస్సాం, హర్యానా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయి. ఇందులో ఇతర రాష్ట్రాలను కూడా వేగంగా చేర్చుతున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. జఇ÷ూ-÷ఇఅఊ విస్తృత అమలుతో, పంట కోత ప్రయోగాలు, సంబంధిత సమస్యలు క్రమంగా ముగుస్తాయని ఆయన అశాభావం వ్యక్తం చేశారు. ఇక ఈశాన్య రాష్ట్రాల రైతులందరినీ ప్రాధాన్యతా ప్రాతిపదికన సంతృప్తిపరిచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, మరింత ముందుకు సాగుతామని కేంద్ర మంత్రి తెలిపారు. అయితే, ఈ పథకం స్వచ్ఛందంగా, ఈశాన్య రాష్ట్రాలలో స్థూల పంటల విస్తీర్ణం తక్కువగా ఉన్నందున, అవసరమయ్యే నిధులు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు.

# తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

## వైకుంఠ ద్వారదర్శనం కోసం ఏర్పాట్లు

**తిరుమల,జనవరి3 తెలుగు వెలుగు:**

తిరుమలలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే యాత్రికుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి చెప్పారు. తిరుమలలోని పలు ప్రాంతాలను అదనపు ఇఒ, జెఇఒ వీరబ్రహ్మం, జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీధర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో అదనపు ఇఒ మాట్లాడుతూ.. వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో శ్రీవారి దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. జనవరి 10, 11, 12వ తేదీలలో అధిక సంఖ్యలో యాత్రికులు రానున్న నేపథ్యంలో అధికారులతో చర్చించి పూర్తి స్థాయిలో ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. దర్శనానికి విచ్చేసే విఐపిలకు వారికి అందించే పాసులలోనే దర్శన సమయం, పార్కింగ్ ప్రాంతం, ప్రవేశ, నిష్క్రమణ గేట్ల వివరాలు పొందిపరిచనున్నట్లు తెలిపారు. విఐపిలు, యాత్రికులు తమకు కేటాయించిన సమయం ప్రకారం మాత్రమే దర్శనానికి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యాత్రికులు తమ పాదరక్షలను గదులలో, వారి వాహనాలలో వదలి రావాలన్నారు. అధిక రద్దీ నేపథ్యంలో తోటి యాత్రికులకు ఇబ్బంది లేకుండా పారిశుద్ధ్యాని పాటించాలని, వ్యర్థాలను టిటిడి ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలోనే వేయాలని కోరారు.



# త్వరలోనే వందేభారత్ స్పీపర్ రైళ్లు

## 180 కిమీ వేగంతో దూసుకు పోయేలా పరీక్షలు

### అన్ని పరీక్షల్లోనూ నెగ్గినట్లు గుర్తింపు

### కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వీడియో వైరల్

**న్యూఢిల్లీ,జనవరి3 తెలుగు వెలుగు:**

త్వరలోనే వందేభారత్ స్పీపర్ రైళ్లు కూడా మనలను పలకరించ బోతున్నాయి. ఇప్పటికే వందేభారత్ రైళ్లు సంచలనంగా మారడంతో పాటు, ప్రయాణికులు కూడా బాగా ఆదరిస్తున్నారు. రైల్వేల చరిత్రలో ఇవి విప్లవాత్మకంగా మారాయి. ఈ క్రమంలో దేశంలో మొట్టమొదటిసారిగా వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలు ఎక్కించేందుకు రైల్వే శాఖ ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే రైలు వేగాన్ని క్రమక్రమంగా పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని అందుకున్నట్లు తెలిసింది. ఈమేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఓ వీడియోను షేర్ చేశారు. అందులో వందే భారత్ స్లీపర్ రైలు 180కిలోమీటర్ల వేగంతో రయ్‌రయ్‌మంటూ దూసుకెళ్లింది. అంత వేగంలోనూ రైల్లో సీటు వద్ద ఉన్న ట్రేపై పెట్టిన గ్లాసులో చుక్క నీరు కూడా కింద పడకపోవడం విశేషం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సూచనల మేరకు రాజస్థాన్‌లోని కోటా రైల్వే డివిజన్‌లో ఈ పరీక్షలు నిర్వహించారు. తొలుత జనవరి 1న రైలును 130 కి.మీ వేగంతో నడిపారు. ఆ తర్వాత వేగాన్ని 140, 150, 160కి పెంచారు. తాజాగా గురువారం ఈ వేగాన్ని గంటకు 180 కిలోమీటర్లకు పెంచారు. రాజస్థాన్‌లోని కోటా నుంచి లబాన్ స్టేషన్ల మధ్య 180 కిమీ వేగంతో దూసుకెళ్లింది. ఆ సమయంలో సాధారణ ప్రయాణికులను సమం చేసేంత బరువును రైల్లో ఉంచారు. విభిన్నమైన ట్రాక్ పరిస్థితుల్లో దీన్ని పరీక్షించారు. వచ్చే నెలలోనూ ఈ ట్రయల్స్ కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు. మరికొన్ని నెలల్లో వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలెక్కించే అవకాశాలున్నాయి. ఈ స్లీపర్ రైల్లో మొత్తం 16 బోగీలు ఉంటాయని అందులో 10 థర్డ్ ఏసీకి, 4 సెకండ్ ఏసీకి, ఒక బోగీ ఫస్ట్ ఏసీకి కేటాయించారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. వందే భారత్ స్లీపర్ రైలులో సీటింగ్‌తో పాటు లగేజీ కోసం రెండు బోగీలు అందుబాటులో ఉంటాయి. కొత్తగా సిద్ధం చేసిన వందేభారత్ స్లీపర్ కోచ్ రైలు పరీక్షల



నిమిత్తం ఇటీవల కోటకు వచ్చింది. అక్కడ దానిపై బరువు ఉంచి, వేర్వేరు వేగంతో ఖాళీగా రన్ చేయడం ద్వారా పరీక్షించారు. అందులో బ్రేకింగ్ సిస్టమ్, ఎయిర్ సస్పెన్షన్, కప్లర్ ఫోర్స్‌లను పరీక్షించారు. ఈ రైలును గంటకు 180 కి.మీ వేగంతో నడిపారు. ఈ పరీక్ష డిసెంబర్ 31 నుంచి కోట రైల్వే డివిజన్‌లోని ఢిల్లీ-ముంబై రైల్వే ట్రాక్‌పై ప్రారంభమైంది. ఇందులో వందే భారత్ ట్రయల్ మొదట నాగ్దా మధ్య.. తర్వాత సవాయి మాధోపూర్, కోట మధ్య నిర్వహించబడుతోంది. ఈ పరీక్షల అనంతరం పూర్తి నివేదికను రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే బోర్డుకు పంపనుంది. కోటా నాగ్దా రైల్వే సెక్షన్‌లోని రోహల్ ఖుర్ద్, చౌమహ్లా మధ్య మొదట్లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులతో సమానమైన బరువుతో నడిచింది. ఇందులో మొదట్లో 130, తర్వాత 140, తర్వాత 150 స్పీడ్‌తో ట్రయల్‌ను తీసుకున్నారు. దీని తర్వాత రైలును జనవరి 1న 160 వేగంతో, రోహల్ ఖుర్ద్ విక్రమ్‌ఘర్‌లో 177 వేగంతో అదే ట్రాక్‌పై పరీక్షించారు. అలాగే రోహల్ ఖుర్ద్, కోటా మధ్య 40 కిలోమీటర్ల దూరంలో 180 కి.మీ వేగంతో రైలు ట్రయల్ చేశారు. ఇందులో భాగంగా వందేభారత్ స్లీపర్ టెస్టింగ్ మూడో రోజు గురువారం కూడా జరిగింది. దీని కింద కోటా నుంచి లాబన్ మధ్య 30 కిలోమీటర్ల దూరంలో ప్రయాణికుల సమాన బరువును ఉంచుతూ వందే భారత్ 180 కి.మీ వేగంతో నడపబడింది. ఇవి సక్సెస్ అయితే ఇక ప్రయాణగమ్యం తగ్గి ప్రయాణం సుఖవంతంకానుంది.

# పాఠశాలలకు ఆదివారాలు కాకుండానే తొమ్మిది సెలవులు

**హైదరాబాద్, జనవరి 3 తెలుగు వెలుగు:**

కొత్త ఏడాది మొదటి నెలలోనే ఆదివారాలు కాకుండా ఏకంగా తొమ్మిది సెలవులు వచ్చాయి. హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని ఇతర జిల్లాల్లోని పాఠశాలలకు 2025 జనవరిలో తొమ్మిది సెలవులు ఉండబోతున్నాయి. పబ్లిక్ హాలీడేస్, పండగ సెలవులు, జయంతి వేడుకలు అన్నీ కలిపి ఏకంగా తొమ్మిది రోజులపాటు సెలవులు రావడంతో విద్యార్థులు ఉబ్బితబ్బిపోతున్నారు. తెలంగాణ క్యాలెండర్ ప్రకారం జనవరి నెలలో నాలుగు సాధారణ సెలవులు ఉన్నాయి. నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1న, భోగి పండగ నేపథ్యంలో జనవరి 13న, సంక్రాంతి సందర్భంగా జనవరి 14, గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో జనవరి 26న సెలవులు ఉన్నాయి. ఈ సెలవుల్లో హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని ఇతర జిల్లాల్లోని అన్ని పాఠశాలలు మూసివేయనున్నారు. ఆదివారాలు, సాధారణ సెలవులు కాకుండా మరో మూడు ఆప్షనల్ హాలిడేస్‌ని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. హజ్రత్ అలీ జయంతి సందర్భంగా జనవరి 14న, కనుము నేపథ్యంలో జనవరి 15న, షబ్-ఎ-మెరాజ్ జన్మదినం సందర్భంగా జనవరి 25న ఆప్షనల్ హాలీడేస్ ఇచ్చింది. అలాగే సెకండ్ సాటర్ డే సందర్భంగా మరో సెలువు విద్యార్థులకు ఇవ్వనున్నారు. జనవరి 14న హజ్రత్ అలీ పుట్టినరోజు సెలవుదినం కాగా, అదే రోజు సంక్రాంతి పండగ వచ్చింది. అయితే తెలంగాణలోని అన్ని పాఠశాలలు ఆప్షనల్ హాలీడేస్ ప్రకారం మూసివేయరు. షబ్-ఎ-మెరాజ్ జయంతికి మైనారిటీ పాఠశాలలకు మాత్రమే సెలవు ఇవ్వనున్నారు. దీంతో ఆదివారాలు కాకుండా ఏకంగా 9 రోజులు విద్యార్థులకు సెలవులు వచ్చినట్లు అయ్యింది. ఇన్నేసి సెలవులు ఉండడంతో విద్యార్థులు ఎగిరి గంతేస్తున్నారు.




# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**మెదక్, జనవరి 3 తెలుగు వెలుగు:**

మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారు, ఆటో ఢీ కొనడంతో ముగ్గురు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన నర్సాపూర్ పట్టణ సమీపంలోని మెదలమ్మ గుడి సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..సంగారెడ్డి జిల్లా నర్సాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న రెండు ఆటోలను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే చనిపోగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చి క్షతగాత్రులను నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ఆత్మహత్యలే పరిష్కారం కాదు : ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్,జనవరి 3 తెలుగు వెలుగు:**

చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలకు పాల్పడవద్దని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఇటీవల వరుసగా పోలీసుల ఆత్మహత్యల నేపథ్యంలో ఆయన స్పందించారు. అనవసర విషయాల్లో తలదూర్చి మనస్తాపాలకు లోను కావొవద్దన్నారు. ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే తమ కుటుంబాలతో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఎవరి ఎవరికి చెప్పకుండా ఉంటే అవి ఆత్మహత్యలకు పురిగొల్పుతాయన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పోలీసు సిబ్బందికి తగిన కౌన్సెలింగ్, సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. తెలంగాణలో గత 30 రోజుల్లోనే ఆరు మంది పోలీసులు తమ విలువైన ప్రాణాలను చేజేతులా నాశనం చేసుకున్నారని ఆర్ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న కూడా ఒక కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నారు. ఈ పరంపర ఇంతటితో ఆగాలి అని ఆయన అన్నారు.



# రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికలు : బీవీ రాఘవులు

**సంగారెడ్డి, జనవరి 3 తెలుగు వెలుగు:**

రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికల కోసం బీజేపీ ప్రయత్నిస్తున్నదని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు విమర్శించారు. సంగారెడ్డి సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఢిల్లీ ఎన్నికల్లో ప్రయోజనం కోసమే ఒకే దేశం, ఒకే ఎన్నికని బీజేపీ కుట్రలు పన్నుతున్నది. పార్లమెంట్‌లో జమిలి బిల్లు పాస్ కాదని విషయం తెలిసినా హైలెట్ కావడం కోసమే బీజేపీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నదని మండిపడ్డారు. రాష్ట్రంలో మంత్రులు కస్తూర్బా ఉద్యోగుల సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. పంజాబ్‌లో గత 39 రోజులుగా రైతులు ఉద్యమం చేస్తున్నారు. దలేవాల్ అనే రైతు నాయకుడు హాస్పిటల్‌లో నిరాహార దీక్ష చేస్తున్నారు . అయినా కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళనలపై స్పందించకపోవడం దారుణమన్నారు. కస్తూర్బా గాంధీ ఉద్యోగులు గత 25 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్‌లపై దృష్టి సారించాలి. ఉద్యోగులను చర్చలకి పిలిచి ప్రభుత్వం మాట్లాడాలని సూచించారు.





## కోటి రూపాయలు ఇస్తాను.. కానీ పుస్తకాలు ఇవ్వను : పవన్‌కళ్యాణ్

విజయవాడలోని ఇందిరాగాంధీ మైదానంలో 35వ బుక్ ఫెస్టివల్ ప్రారంభమయిన విషయం తెలిసిందే. ఈ బుక్ ఫెస్టివల్‌ను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జనవరి 2న సాయంత్రం లాంఛనంగా ప్రారంభించారు. 234 స్టాళ్లతో అనేకమంది ప్రచురణకర్తలు ఈ మహోత్సవంలో పాల్గొననున్నారు. సాహితీ నవజీవన్ బుక్ లింక్స్ అధినేత పిడికిలి రామకోటేశ్వరరావు పేరును ఈ బుక్ ఫెస్టివల్ ప్రాంగణానికి పెట్టారు. ప్రధాన సాహితీవేదికకు ఈనాడు అధినేత దివంగత రామోజీరావు పేరు పెట్టారు. విద్యార్థుల కార్యక్రమాలు జరిగే ప్రతిభా వేదికకు దివంగత పారిశ్రామిక వేత్త రతన్ టాటాపేరు పెట్టారు. ఈ పుస్తక మహోత్సవం 2వ తేదీనుంచి 12వ తేదీ వరకు జరుగనున్నాయి. అయితే ఈ బుక్ ఫెస్టివల్‌లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కోటి రూపాయలు అయిన ఇవ్వడానికి వెనుకాడను కానీ నా దగ్గర పుస్తకాలు ఉన్న ఇవ్వడానికి ఆలోచిస్తాను. పుస్తకాన్ని ఇవ్వాలి అంటే నా సంపదను ఇచ్చినట్లే అని నాకు అనిపిస్తుంది. కర్ణుడు కవచ కుండలాలను కోసేస్తే ఎలా బాధ పడుతాడో తెలీదు కానీ.. నా పుస్తకం ఇవ్వాలంటే కింద, మీద పడిపోతాను అంత మమకారం పుస్తకాలు అంటే అని పవన్ చెప్పుకోచ్చాడు. పుస్తక పఠనం లేకపోతే నేను ఏలా ఉండేవాడినో అనిపిస్తది. నేను ఇంటర్ కూడా ఎందుకు ఆపేశాను అంటే నేను కోరుకుంటున్న చదువు పుస్తకాల్లో, క్లాస్ రూంలో లేదు అందుకే ఇంటర్ ఆపేశాను. రవీంద్రనాథ్ ఠాగూర్ స్కూలుకి వెళ్లకుండా ఇంట్లోనే కూర్చొని చదువుకున్నాడు.. నేను ఠాగూర్ గారి ప్రేరణతో ఆయన లాగే చెట్లు, మొక్కలు చూస్తూ పుస్తకాలు పెట్టుకొని ఉండిపోయాను అంటూ పవన్ కళ్యాణ్ చెప్పుకోచ్చాడు.

## నాన్న అలా అంటాడనుకోలేదు : కీర్తిసురేష్



హీరోయిన్ కీర్తి సురేశ్ ఇటీవల తన చిరకాల మిత్రుడు ఆంటోనిని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో వీరిద్దరి పెళ్లి జరిగింది. 15 ఏళ్ల ప్రేమకథను రోజుకో ఎపిసోడ్‌లాగా కీర్తి పంచుకుంటున్నారు. బేబీజాన్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి విశేషాలను పంచుకున్నారు. ముఖ్యంగా క్రిస్టియన్ పద్ధతి గురించి మాట్లాడుతూ.. ఆంటోనీ కుటుంబ ఆచారాలకు అనుగుణంగా ఆ సంప్రదాయం లో పెళ్లి చేసుకున్నామన్నారు. "క్రిస్టియన్ సంప్రదాయంలోనూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాక మా నాన్నతో మాట్లాడాను. 'నాన్నా.. ఈ సంప్రదాయం ప్రకారం వధువును ఆమె తండ్రి పెళ్లి వేదిక పైకి తీసుకురావాలి. నా కోసం మీరు కూడా ఆ విధంగా చేస్తారా?' అని అడిగా. 'తప్పకుండా చేస్తాను. మనం రెండు సంప్రదాయాల్లో వివాహం జరుపుతున్నాం. కాబట్టి నేను కూడా ఆ పద్ధతులు పాటిస్తాను' అని ఆయన బదులిచ్చారు. ఆ మాట నాకెంతో సంతోషాన్ని ఇచ్చింది. నేను చెప్పిన దానికి ఆయన అంగీకరిస్తారని అసలు ఊహించలేదు. కానీ ఆయన నా కోసం ఆ విధంగా చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది" అని కీర్తి సురేశ్ తెలిపారు. ఇటీవల బేబీజాన్ ఈవెంట్‌కు వెళ్లిన ఆమె పసుపుతాడు (మంగళసూత్రం)తో హాజరు కావడంపై ఆమె స్పందించారు. "దక్షిణాదిలో ఒక సంప్రదాయం ఉంది. పెళ్లి సమయంలో వధువు మెడలో వరుడు పసుపుతాడు కడతాడు. దానిని మేమెంతో పవిత్రంగా భావిస్తాం. పెళ్లైన కొన్ని రోజులకు ఒక మంచి ముహూర్తం చూసి మంగళ సూత్రాలను బంగారు చైన్‌లోకి మార్చుకుంటాం. జనవరి చివరివరకూ మంచి రోజులు లేవు. అప్పటివరకూ నేను ఎక్కడికి వెళ్లినా పసుపు తాడు తో కనిపిస్తాను" అని తెలిపారు. ఆంటోనీ, కీర్తి 15 ఏళ్లగా ప్రేమలో ఉన్నారు. కీర్తి కంటే అతను ఏడేళ్ల పెద్దవాడు. అందరిలాగే రిలేషన్‌లో ఉన్నప్పుడు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నామని కీర్తి చెప్పారు. కొవిడ్ సమయంలో కలిసి ఉన్నామని, 2022లో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నామని కీర్తి అన్నారు. పెద్దల అంగీకారంతో ఈ జంట డిసెంబర్‌లో వివాహబంధంలోకి అడుగుపెట్టింది. కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో గోవాలో పెళ్లి జరిగింది.



## 12 ఏళ్లకు థియోటర్లలోకి విశాల్ సినిమా

తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ విశాల్. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విశాల్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది. విశాల్ నటించిన చిత్రాల్లో ఒకటి మదగజరాజ. యాక్షన్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రాన్ని సుందర్ సీ డైరెక్ట్ చేశాడు. అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. సంతానం, సోనూసూద్ కీలక పాత్రల్లో నటించారు. 2013 పొంగల్ కానుకగా జనవరిలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా పలు కారణాలతో వాయిదా పడ్డది. 12 ఏండ్ల లాంగ్ గ్యాప్ తర్వాత థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అయింది. జెమినీ ఫిల్మ్ సర్క్యూట్ తెరకెక్కించిన ఈ చిత్రం జనవరి 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. అజిత్‌కుమార్ నటించిన విదాముయార్చి సంక్రాంతి బరిలో నుంచి తప్పుకోవడంతో విశాల్ టీం ఈ నిర్ణయం తీసుకుందట. ఈ చిత్రానికి విజయ్ ఆంటోనీ సంగీతం అందించాడు. మరి దశాబ్దం తర్వాత థియేటర్లలోకి వస్తున్న ఈ సినిమాకు ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి.

## ఏడాదిలోనే మహేష్‌బాబు సినిమా



రాజమౌళితో సినిమా అంటే ఎంత పెద్ద స్టార్ అయినా సై అనాల్సిందే. ఆ కాంబినేషన్ ఫ్యాన్స్‌కు పండగ. అయితే హీరో మాత్రం మినిమం మూడేళ్లు మరో పని లేకుండా లాక్ అయిపోవాల్సిందే. జక్కన్నతో సినిమా అంటే మరో మూడేళ్లు అభిమాన హీరో తెరపై కనిపించడనే భయం అభిమానులకు ఉంటుంది. రాజమౌళితో సినిమా ఫిక్సయితే, మినిమం మూడు నాలుగేళ్లు ఆ సినిమాకే అంకితం అయిపోవాలి. పండగలకు, ఇతర సెలబ్రేషన్‌లకు ఫస్ట్ లుక్, టీజర్, గ్లింప్స్ అంటూ ఏ హడావిడి ఉండదు. హీరోలు కూడా జక్కన్నన కండీషన్స్‌కు రెడీ అయిపోతారు. ప్రస్తుతం మహేష్ బాబు రాజమౌళితో ఓ సినిమా చేస్తున్నాడు. ఇది సూపర్‌స్టార్ ఫ్యాన్స్ అందరికీ సంబరమే. ఇప్పుడు మూడేళ్లు మహేశ్ జక్కన్న కాంపౌండ్‌లో లాక్ అయిపోయాడనే భయం వాళ్లలో ఉంటుంది. అయితే తాజాగా రామ్ చరణ్ మాటలు మహేష్ అభిమానుల చెవుల్లో అమృతం నింపినట్లయింది. 'అన్నీ అనుకొన్నట్టు కుదిరితే.. ఏడాదిన్నరలో మహేష్ సినిమా వచ్చేస్తుంది' అంటూ 'గేమ్ ఛేంజర్' ట్రైటర్ ఈవెంట్‌లో రామ్‌చరణ్ చెప్పారు. తను తెలిసి చెప్పాడో, తెలియక చెప్పాడో తెలీదు కానీ, 'చరణ్ మాటలు నిజమైతే సూపర్‌గా ఉంటుంది' అని ఫ్యాన్స్ దేవుళ్లను మొక్కేస్తున్నారు. అయితే చరణ్ మాటలను అంత లైట్ తీసుకోవలసిన పని లేదు. రాజమౌళి ప్లానింగ్ గురించి చరణ్‌కు బాగా తెలుసు. 'బాహుబలి', 'ఆర్.ఆర్.ఆర్' సినిమాల్లాగా మహేష్ సినిమా లేట్ కాకపోవొచ్చన్నది ఇన్ సైడ్ వర్గాల మాట. సినిమా థియేటర్లు ఈసారి రాజమౌళి ప్రీ ప్రొడక్షన్‌కి చాలా టైమ్ తీసుకున్నారు. ప్రొడక్షన్ మాత్రం చక చక పూర్తి చేయాలన్నది ఆయన ప్లాన్. నిజానికి లాక్ డౌన్ లేకపోతే 'ఆర్.ఆర్.ఆర్' కూడా చాలా త్వరగా పూర్తయ్యేది. కరోనా వల్ల ఆ సినిమా లేటయింది. 2026 చివర్లో మహేష్ ఎస్ఎస్ఎంబీ29 చిత్రాన్ని విడుదల చేయాలన్నది రాజమౌళి ప్లాన్. అయితే ఈ విషయాన్ని ఆయన బయటకు చెప్పడం లేదు. ఎందుకంటే ఓ రిలీజ్ డేట్ చెప్పడం, అది చేయి జారిపోవడం, మరో రిలీజ్ డేట్ ప్రకటించడం.. ఇలా కన్ఫ్యూజన్ సృష్టించడం జక్కన్నకు ఇష్టం లేదు. 'ఆర్.ఆర్.ఆర్'కు రిలీజ్ డేట్లు చాలా మారాయి. ఈ సారి అలా కాకుండా ఉండాలనుకుంటున్నారు జక్కన్న. అంతే కాదు వీలైనంత లో ప్రొఫైల్‌గా ఉండాలని భావిస్తున్నారు. అందుకే ఎక్కడా ఈ సినిమా గురించి మాట్లాడటం లేదు.రాజమౌళి ఏ సినిమా మొదలుపెట్టినా ప్రెస్ మీట్ పెట్టి కథేంటో చెప్పడం అలవాటు. ఈ సారీ అదీ లేదు. ఎందుకంటే ఇప్పటికే సినిమా ప్రారంభానికి కొబ్బరికాయ కొట్టేశారు. రెగ్యులర్ షూటింగ్ మొదలెట్టే పనుల్లో ఉన్నారు.



## డిఫరెంట్ అవతారాల్లో రాంచరణ్ : డైరెక్టర్ శంకర్



గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్న ఈ మూవీ జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా గేమ్ ఛేంజర్ ట్రైలర్‌ను లాంచ్ చేయగా నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో దూసుకెళ్తోంది. కాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో శంకర్ మాట్లాడిన మాటలు అందరిలో క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి.ఇది అంటున్నారు.. కాదు.. రామ నవమి అని అన్నాడు శంకర్. అందరూ సంక్రాంతి ముందుందని అనుకుంటున్నారు. కానీ అది రామ్ నవమి కాబోతోందంటూ సినిమా ఎలా ఉండబోతుందో శంకర్ హింట్ ఇచ్చేశాడు. ఈవెంట్‌లో శంకర్ మాట్లాడుతూ.. సినిమాలో రాంచరణ్ అద్భుతంగా నటించాడు. సినిమాలో మీరు స్టార్‌ను కాదు.. పాత్రను మాత్రమే చూస్తారు. రాంచరణ్ స్క్రీన్ ప్రెజెన్స్ కోసమే జనాలు థియేటర్లకు వస్తారని భావిస్తున్నాను. చరణ్ ప్రతీ ఫ్రేమ్‌లోనూ అద్భుతంగా కనిపిస్తున్నాడు. రాంచరణ్ డిఫరెంట్ అవతారాల్లో కనిపించనున్నాడు. గేమ్‌ఛేంజర్‌లో ఐఎఎస్ పాత్ర కోసం గడ్డం లేని చిన్న హెయిర్‌స్టైల్‌ని కోరుకున్నాము. నేను అడిగిన ప్రతీ విషయాన్ని చేయడానికి చరణ్ ఒప్పుకున్నాడు. ఇక అప్పన్న పాత్ర గేమ్ ఛేంజర్‌కు గుండెకాయలాంటిది. సినిమా అంతా ఆంధ్రా సంస్కృతి ఉండేలా చూసుకున్నాం. ఆంధ్రా సంస్కృతిని తెరపైకి తీసుకురావడంలో ఆర్ట్ డైరెక్షన్ టీమ్ అద్భుతంగా పని చేసింది. రేసీ స్క్రీన్‌ప్లేతో ఈ సినిమా ఉంటుందని చెప్పుకొచ్చాడు. కడుపునిండా వంద ముద్దలు తిన్న ఏనుగు ఒక ముద్ద వదిలిపెడితే పెద్దగా దానికొచ్చే నష్టమేం లేదు. కానీ అది లక్ష చీమలకు ఆహారం నేను మిమ్మల్ని అడిగేది కూడా కేవలం ఆ ఒక్క ముద్ద మాత్రమే.. మా పార్టీ సేవ చేయడానికే కానీ సంపాదించడానికి కాదంటూ ట్రైలర్‌లో వచ్చే డైలాగ్స్ అందరినీ ఆలోచింపజేసేలా సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690